మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక


## జగన్ కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకో



2లో..


పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 85 | శుక్రవారం | 05 - 09 - 2025 | పేజీలు: 8 | వెల: 4




## రూ.25 లక్షల వరకూ

# ఉచిత చికిత్స


- యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- రాష్ట్రంలో పౌరులందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ కీలక నిర్ణయం

మన గళం, అమరావతి : రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద రాష్ట్రంలో పౌరులందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఏడాదిలో ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలు అయ్యేలా నిర్ణయించింది. ఈ విధానం ద్వారా రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమాను అందించేలా ప్రభుత్వ కార్యాచరణ రూపొందించనుంది.

2493 నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్య సేవ హైబ్రిడ్ విధానం అమలు చేయనున్నారు. మొత్తం 3257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్‌ను రూపొందించారు.

2.5 లక్షల లోపు వైద్య చికిత్సల క్లెయిములు ఇన్సూరెన్సు కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానానికి ఆమోదం తెలిపారు. 2.5 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకూ వ్యయాన్ని

2 లో..






## చట్టాలు చేసేది

# గవర్నర్లు కాదు

మన గళం, న్యూఢిల్లీ : చట్టాలు చేయడం అసెంబ్లీల పరిధిలోకి మాత్రమే వస్తుందని, ఆ ప్రక్రియలో గవర్నర్లకు ఎటువంటి పాత్ర ఉండదని రాష్ట్ర ప్రభుత్వాలు బుధవారం సుప్రీంకోర్టులో వాదించాయి. రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలియచేసేందుకు గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించడంపై వివిధ రాష్ట్రాలు దాఖలు చేసిన పిటిషన్లపై భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం బుధవారం ఏడవ రోజు విచారణ కొనసాగించింది. ధర్మాసనం పశ్చిమ

2 లో..

## సామాన్యులకు ఊరటనిస్తూనే

# ఆర్థిక రంగం బలోపేతం



- జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోదీ స్పందన

మన గళం, న్యూఢిల్లీ : భారీ సంస్కరణలకు జీఎస్టీ మండలి ఆమోదం తెలపడంపై ప్రధాని మోదీ స్పందించారు. తాజా సంస్కరణలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. వ్యాపారం మరింత సరళతరమవుతుందని, చిరు వ్యాపారులకు మరింత ప్రయోజనం చేకూరుతుందన్నారు. సామాన్య ప్రజలకు ఊరటనిస్తూనే ఆర్థిక రంగాన్ని బలోపేతం చేసేలా కేంద్ర ప్రభుత్వం సంస్కరణలకు శ్రీకారం చుట్టిందంటూ ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సామాన్యులు, మధ్యతరగతి వారు, రైతులు, మహిళలు, యువత, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల వారికి ప్రయోజనం కలిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి నిర్ణయం తీసుకున్నాయని ఆయన చెప్పారు. జీఎస్టీలో భారీ సంస్కరణలు తీసుకురాబోతున్నట్లు ఎర్రకోట వేదికగా తాను స్వాతంత్ర్య దినోత్సవాన ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు.

## రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి.వెంకటేష్‌ను

# కలిసిన భాజపా నేత నగరూరు రాఘవేంద్ర



(మన గళం,కర్నూలు ప్రకాష్ నగర్) : రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి.వెంకటేష్ ను భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర కలిశారు. నగరంలోని స్థానిక సంకల్ బాగ్‌లో ఉన్న టి.జి. నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు కూటమి ప్రభుత్వం డైరెక్టర్ గా నియమించిన నేపథ్యంలో ఆయన టి.జి.ని కలిసి, ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్ పర్సన్ నగరూరు శమంతకమణి, డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర సతీమణి టి.హిమబింధు,తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ డైరెక్టర్ గా భాజపా నేత

# నగరూరు రాఘవేంద్ర నియామకం



(మన గళం న్యూస్ నెట్ వర్క్) : ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్టక్చర్ డెవలప్ మెంట్ డైరెక్టర్ గా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర నియమితులయ్యారు. కూటమి ప్రభుత్వం ఈ మేరకు బుధవారం నిర్ణయం తీసుకుంది. తనతో పాటుగా మరో 13 మందిని డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. కాగా, భాజపా తరపున రాష్ట్రం నుంచి కేవలం నగరూరు రాఘవేంద్ర ఒక్కరినే నియమించడం గమనార్హం. గతంతో పాటు, నేటికీ పార్టీ పటిష్టతకు, బలోపేతానికి అహర్నిశలు ఆయన చేసిన, చేస్తున్న సేవలను గుర్తించి, ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ

# కెమెరాలు తప్పనిసరి



### పోలీస్ స్టేషన్లలో పని చేయని సీసీటీవీ కెమెరాలు.. సుప్రీంకోర్టు కీలక నిర్ణయం..

మన గళం, న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా ఉన్న పలు పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలు పని చేయకపోవటం లేదంటూ తాజాగా ఓ జాతీయ మీడియాలో కథనం వెలువడింది. ఆ కథనంపై సుప్రీంకోర్టు స్పందించింది. భారత అత్యున్నత న్యాయస్థానం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. సుమోటో పిల్‌గా విచారణ చేపట్టడానికి సిద్ధమైంది. ఈ ఏడాది ఎనిమిది నెలల్లో ఒక్క రాజస్తాన్‌లోనే 11 పోలీస్ కస్టడీ మరణాలు సంభవించాయని బెంచ్‌లోని న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతా వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసుకుని సుమోటోగా పిల్‌ను స్వీకరించినట్లు తెలిపారు.

పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలు తప్పని సరిగా ఉండాలని 2020లోనే సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నైట్ విజన్, ఆడియో రికార్డింగ్ ఉన్న సీసీటీవీ

2 లో..

## రూ.6,01,000లకు లడ్డూను

# దక్కించుకున్న ఎం.పి.బైరెడ్డి శబరి



- వరుసగా ఐదోసారి..వేలంపాటలో తనదే విజయం

(మన గళం,కర్నూలు పాతబస్తీ) : వరుసగా ఐదోసారీ ఎం.పి.బైరెడ్డి శబరి విజయం సాధించారు. కర్నూలు నగరంలోని స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేశ్ లడ్డూ వేలంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. పాతబస్తీలోని శ్రీ రాంభొట్ల వారి దేవాలయం ఎదుట ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఈ వేలం పాట జరిగింది. గురువారం జరిగిన ఈ వేలంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, సినీ నిర్మాత సంజీవరెడ్డితో పోటీ పడిన ఎం.పి.బైరెడ్డి శబరి చివరికి రూ. 6,01,000లకు లడ్డూని దక్కించుకున్నారు. ప్రజల వాక్కే తన నోట ఈ వేలం పాటలో పలికించిందని ఎం.పి.బైరెడ్డి శబరి ఈ సందర్భంగా పాత్రికేయులతో చెప్పారు.

## పదవులు తనకు ముఖ్యం కాదు,

# పదవులకే నేను అలంకారం

- రాయలసీమను తన అడ్డాగా భావిస్తానన్న బాలయ్య



మన గళం, కృష్ణా జిల్లా : పదవులు తనకు ముఖ్యం కాదని, వాటికే తాను అలంకారం అని హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. తన సినీ ప్రస్థానంలో 50 ఏళ్లు పూర్తి చేసుకుని, 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించిన తర్వాత ఆయన తొలిసారిగా కృష్ణా జిల్లాలోని తన స్వగ్రామం నిమ్మకూరును సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, అభిమానులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. నిమ్మకూరు చేరుకున్న బాలకృష్ణకు

2 లో..

## లిక్కర్ స్కాంలో లోకేశ్ పై సజ్జల తీవ్ర ఆరోపణలు



మన గళం, విజయవాడ : ఏపీ లిక్కర్ స్కాం వ్యవహారంలో మంత్రి నారా లోకేశ్ కు సంబంధాలున్నాయంటూ వైసీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసులో ప్రచారంలో ఉన్న ప్రద్యుమ్న అనే వ్యక్తికి లోకేశ్‌తో సంబంధాలున్నాయని, గతంలో లోకేష్ 'స్టూడియో-ఎన్' ఛానెల్‌ను ప్రమోట్ చేశారని

2 లో..

# చట్టాలు చేసేది గవర్నర్లు కాదు

బెంగాల్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాల వాదనలు ఆలకించింది. బిల్లులను నిరవధికంగా పెండింగ్‌లో పెట్టే విచక్షణాధికారం గవర్నర్లకు ఉండడాన్ని ఈ రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పశ్చిమ బెంగాల్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు తప్పనిసరిగా సంతకం చేయాలని చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన చట్టం రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే కేంద్రం ఆ చట్టాన్ని రద్దు చేయవచ్చని లేదా కోర్టులో సవాలు చేయవచ్చని ఆయన తెలిపారు. కాని ప్రజాభీష్టాన్ని గవర్నర్ అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. తన వ్యక్తిగత సంతృప్తి ఆధారంగా గవర్నర్లు బిల్లులను పెండింగ్‌లో పెట్టడానికి అనుమతిస్తున్నట్లు ఆర్టికల్ 200లో ఏ నిబంధన చెప్పలేదని ఆయన వాదించారు. బిల్లులను గవర్నర్లు అడ్డుకోవడం వల్ల కేంద్రం-రాష్ట్ర మధ్య ఘర్షణలను పెంచుతుందని, ప్రజాస్వామ్యానికి ఇది ముప్పుగా పరిణమించగలదని హిమాచల్ ప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ఆనంద్ శర్మ హెచ్చరించారు. కర్ణాటక తరఫున సీనియర్ న్యాయవాది గోపాల్ సుబ్రహ్మణ్యం కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్రాలలో రెండు ప్రభుత్వ వ్యవస్థలు ఉండరాదని వాదించారు. రెండు రాజ్యాంగపరమైన పరిస్థితులలో తప్పించి గవర్నర్లు రాష్ట్ర మంత్రిమండలి సూచన మేరకు పనిచేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. కాగా, అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు నిరవధికంగా పెండింగ్‌లో ఉంచలేరని ధర్మాసనం నిర్ద్వంద్వంగా తెలిపింది.

# పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరి



కెమెరాలను మాత్రమే వాడాలని స్పష్టం చేసింది. సీసీటీవీ ఫుటేజీ రికార్డులను కనీసం 18 నెలలపాటు భద్రపరచాలని తెలిపింది. కస్టోడియల్ వేధింపులు, మరణాలకు సంబంధించిన దర్యాప్తు సమయంలో ఆ సీసీటీవీ కెమెరాల రికార్డులు అందుబాటులో ఉండేలాగా చూసుకోవాలని పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాల బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలదే. జాతీయ మీడియా కథనం ప్రకారం.. సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా దేశవ్యాప్తంగా ఉన్న చాలా పోలీస్ స్టేషన్లు పని చేయని సీసీటీవీ కెమెరాలతోటే కాలం వెల్లదీస్తున్నాయి. కస్టోడియల్ వేధింపుల సమయంలో సీసీటీవీ ఫుటేజీలు లేక దర్యాప్తునకు ఆటంకం ఏర్పడుతోంది. కస్టోడియల్ వేధింపుల సమయంలో సీసీటీవీ ఫుటేజీలు లేకపోవటం, టెక్నికల్ సమస్యలు దర్యాప్తునకు ఆటంకం కలిగిస్తున్నాయని పోలీస్ ఏజెన్సీలు తరచుగా చెబుతూ ఉన్నాయి.

# పదవులు తనకు ముఖ్యం కాదు, పదవులకే నేను అలంకారం

గురుకుల పాఠశాల విద్యార్థులు గౌరవ వందనంతో స్వాగతం పలకగా, గ్రామ మహిళలు మంగళ హారతులు పట్టారు. అనంతరం, బాలకృష్ణ తన తల్లిదండ్రులైన స్వర్గీయ ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నాకు తండ్రి, గురువు, దైవం అన్నీ ఎన్టీఆరే. ఆయన నటనలో దరిదాపులకు చేరాలన్నదే నా తపన. ఈ విజయాలన్నీ నా తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నాను" అని భావోద్వేగంగా ప్రసంగించారు. రాయలసీమను తన అడ్డాగా భావిస్తానని బాలకృష్ణ స్పష్టం చేశారు. "దృఢ సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు. రాయలసీమకు నీరిచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు దాన్ని నిరూపించారు. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురంలో తాగునీటి సమస్యను పరిష్కరించడం ఎంతో సంతోషాన్నిచ్చింది" అని తెలిపారు. సామాజిక అంశాలపై కూడా బాలకృష్ణ స్పందించారు. ఇటీవల తెలంగాణలో వరదల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు ప్రజలు ఎక్కడ కష్టాల్లో ఉన్నా ఒకరికొకరు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వాడకంపై ఆయన మాట్లాడుతూ, "ప్రపంచం సోషల్ మీడియా వల్ల చిన్నదైపోయింది. దానిని మంచి పనులకు వాడండి కానీ, వినాశనానికి కాదు" అని యువతకు హితవు పలికారు. తన రాబోయే చిత్రం 'అఖండ 2' గురించి వివరిస్తూ, "ఈ సినిమాను ఏ కులానికో ఆపాదించవద్దు. హైందవ ధర్మానికి ప్రతిరూపంగానే ఈ చిత్రాన్ని తెరకెక్కించాం" అని స్పష్టం చేశారు. తన సంతోషాన్ని గ్రామస్థులతో పంచుకోవడానికే నిమ్మకూరు వచ్చానని బాలకృష్ణ తెలిపారు.



# రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స



ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల మంది పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా ఎన్టీఆర్ వైద్య సేవ హైబ్రిడ్ విధానాన్ని రూపొందించారు. కొత్త వైద్య కళాశాలల విషయంలోను కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. రెండో దశలో మిగిలిన ఆరు ప్రాంతాల్లోని వైద్య కళాశాలలను పీపీపీ కింద ఏర్పాటు చేసేందుకు ఫీజిబిలిటీ రిపోర్టు సిద్ధం చేయాలని నిర్ణయించారు. భావ ప్రకటన స్వేచ్ఛ ఉండొచ్చు కానీ అది శృతి మించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టుల నివారణకు తీసుకురావాల్సిన విధి విధానాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. హోంమంత్రి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని, పార్థసారథిలతో ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కొత్త చట్టం తీసుకొచ్చేందుకు నిబంధనల రూపకల్పనకు ఉపసంఘం కృషి చేయనుంది. తప్పుడు పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు ఉండేలా చట్టం ఉండాలని సీఎం వ్యాఖ్యానించారు. అక్రమ నిర్మాణాలు క్రమబద్ధీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇకపై ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా అధికారులు కఠినంగా ఉండాలని చంద్రబాబు ఆదేశించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాల పై సహచరులతో చర్చించారు.

జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రివర్గం అభినందనలు తెలిపింది. భారత్ త్వరలోనే ప్రపంచంలో తొలి 3 స్థానాల్లో ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. 2047 లక్ష్యాలకు అనుగుణంగా మొదటి స్థానంలో నిలుస్తామని సీఎం వెల్లడించారు.

యూరియా నిల్వలపైన జరుగుతున్న దుష్ప్రచారం పైనా చర్చించారు. రాష్ట్రంలో ఎరువులు ఇబ్బందులు లేకండా చేసుకున్నా వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేసిందని చంద్రబాబు మండిపడ్డారు. సమస్య లేకుండా చేసుకున్నా సరైన సమయంలో వైఎస్సార్సీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టలేదని అన్నారు. శాఖల మధ్య సమన్వయంతో ఇకపై ఇలాంటి దుష్ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో పెట్టే పోస్టులకు ఆధార్ అకౌంటబిలిటీ లాంటిది ఉండేలా చట్టం ఉండాలనే అంశంపై చర్చ జరిగింది.

# లిక్కర్ స్కాంలో లోకేశ్ పై సజ్జల తీవ్ర ఆరోపణలు



ఆయన వెల్లడించారు. స్టూడియో-ఎన్ చానల్లో గతంలో ప్రద్యుమ్న క్రియాశీలక డైరెక్టర్ గా వ్యవహరించాడని తెలిపారు. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాంలో తమ వారిపై వస్తున్న ఆరోపణలను సజ్జల తీవ్రంగా ఖండించారు. యాక్టివిటీ లేని భీమ్ కంపెనీకి అసలు బ్యాంక్ ఖాతానే లేదని, అలాంటి కంపెనీ ద్వారా లావాదేవీలు ఎలా జరుగుతాయని ఆయన ప్రశ్నిం చారు. చంద్రబాబు లేని స్కామ్‌ను సృష్టించి, ప్రజల్లో విషం నింపేందుకు కట్టుకథలు అల్లుతున్నారని విమర్శి ంచారు. సిట్ పేరుతో టీడీపీ, ఎల్లో మీడియా కలిసి కుట్రలు పన్నుతున్నాయని, తమ ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీ అత్యంత పారదర్శకంగా ఉండేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రైతుల సమస్యలపైనా సజ్జల స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలోనే రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావాలనే యూరియాకు కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో దివ్యాం గులకు ఇచ్చే పెన్షన్ల విషయంలో కూడా లంచాలు వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబు, లోకేశ్ ఫేక్ వార్తలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, రాష్ట్ర సమస్యలను గాలికొదిలేసి విష ప్రచారానికే పరిమితమయ్యారని సజ్జల విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్‌డీవో కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు.

# జగన్ కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకో

**- జగన్ ఐదేళ్ల నిర్వాకం వల్ల బుడమేరు కట్ట తెగి సమస్యలు ఎదుర్కొనాం - మంత్రి నారా లోకేష్**



మన గళం, అమరావతి : మంత్రివర్గ సమావేశానికి ముందు మంత్రులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అల్పాహార విందు ఇచ్చారు. ఈ భేటీలో మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు నారా లోకేష్. డీఎస్సీకి ఎన్ని ఇబ్బందులు సృష్టించినా రికార్డు స్థాయిలో 16వేల పై చిలుకు పోస్టులు విజయవంతంగా భర్తీ చేశామని ఉద్ఘాటించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా సక్రమంగా నిర్వహించలేదని విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థులందరితో ఒక అభినందన సభ నిర్వహిస్తే బాగుంటుందని ఈ సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. గత ఏడాది ఇదే సమయంలో తలెత్తిన బుడమేరు వరదపై మంత్రులు చర్చించారు. జగన్ ఐదేళ్ల నిర్వాకం వల్ల బుడమేరు కట్ట తెగి సమస్యలు ఎదుర్కొన్నామని లోకేష్ ప్రస్తావించారు. గత ఏడాది అనుభవాలతో ఈసారి అప్రమత్తంగా ఉన్నామని లోకేష్ చెప్పుకొచ్చారు. అన్ని శాఖల సమన్వయంతో గత ఏడాది సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నామని లోకేష్ స్పష్టం చేశారు. ఇన్‌చార్జ్ మంత్రులు తమ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల్లో కార్యకర్తలను కలవాలని లోకేష్ సూచించారు. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌లు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల నుంచి నియోజకవర్గ పరిస్థితులపై ఇన్‌చార్జ్ మంత్రులు ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు లోకేష్. జిల్లాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా అని లోకేష్ ఆరా తీశారు. అన్ని జిల్లాల్లో తగినంత లభ్యత ఉందని మంత్రులు సమాధానం ఇచ్చారు. అక్కడక్కడా రైతులు క్యూ ఉన్నా వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరిస్తున్నారని మంత్రులు చెప్పుకొచ్చారు. రైతుల ముసుగులో వైసీపీ నేతలు చేసే కుతంత్రాలను ధీటుగా తిప్పి కొట్టాలని లోకేష్ పేర్కొన్నారు.

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి రోజు కన్న తల్లి పట్ల జగన్ వ్యవహరించిన తీరు రాష్ట్రమంతా చూసిందని లోకేష్ గుర్తుచేశారు. కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకోయిజం జగన్ రూపంలోనే చూశామని లోకేష్ తెలిపారు. కన్న తల్లి, సొంత చెల్లితో జగన్‌కు ఉన్న విభేదాలతోనే పార్టీలో ఇమడలేక, బయటకు రాలేక చాలా మంది వైసీపీ నేతలు సంకట స్థితి ఎదుర్కొంటున్నారని మంత్రులు వివరించారు. అయితే, లోకేష్‌తో జరిగిన ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలపైనా మంత్రుల మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీలో నాలుగు స్లాబ్‌లను రెండుకు కుదించి నిత్యావసరాల ధరలు తగ్గించడం చారిత్రాత్మక సంస్కరణ అని లోకేష్ ఉద్ఘాటించారు. సరళమైన వృద్ధి, ఆధారిత పన్ను విధానం ఒక నిర్ణయాత్మక అడుగును సూచిస్తోందని తెలిపారు. ఈ మైలురాయి సంస్కరణలు చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోదీని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని లోకేష్, మంత్రులు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, మ్యాప్‌లు, చార్టులు, పెన్సిళ్లు, షార్ప్‌నర్లు, వ్యాయామ పరికరాలపై జీఎస్టీ తగ్గింపులను విద్యా శాఖ మంత్రిగా ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని చెప్పుకొచ్చారు. విద్యపై కుటుంబాల భారాన్ని తగ్గించడంలో జ్ఞాన-ఆధారిత ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో ఇవి చాలా దోహదపడతాయని లోకేష్ నొక్కిచెప్పారు.

## సెక్యూరిటీ చరణ్ శంకర్ కుటుంబాన్ని ఆదుకుంటాం



మనగళం, కర్నూలు సిటీ : ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పది సంవత్సరాల నుండి భద్రత కోసం ఏర్పాటుచేసిన ఏజెన్సీలలో సెక్యూరిటీ గార్డ్స్ గా పనిచేస్తున్న చరణ్ శంకర్ (40) కుటుంబాన్ని ఆదుకుంటామని ఈగల్ ఏజెన్సీ ఎస్ఓ సర్వేశ్వరరావు హామీ ఇచ్చారు. అప్పులబాధలు భరించలేక లైజాల్ తాగి ఆత్మహత్యకు పాల్పడిన చరణ్ శంకర్ కుటుంబాన్ని హాస్పిటల్ హెల్త్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ రామాంజనేయులు,ఈగలు ఏజెన్సీ అధికారులు సర్వేశ్వరరావు, రామకృష్ణ, సూపర్వైజర్లు, సీఐటీయూ నాయకులు విజయ్, రామకృష్ణ,మహమూద్ పరామర్శించారు. చరణ్ శంకర్ కు నివాళులర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 10 అందజేశారు. చరణ్ శంకర్ కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని, కుటుంబ సభ్యులకు సెక్యూరిటీ ఉద్యోగం ఇస్తామని సర్వేశ్వరరావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గణేష్, బాలతిమ్మయ్య, అయ్యన్న, యోగేశ్వర్, యేసు, కిరణ్, నరసప్ప, నరసింహ, చంద్రబాబు, మద్దిలేటి, ఏఐటీయూసీ నాయకులు ప్రణీత్,బాలు,రాజేష్,నవీన్,రాజు, భాస్కర్,సుంకన్న పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తలపై దాడిని ఖండించిన ఎంపీ నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా కోసిగిలో టీడీపీ కార్యకర్తల పై వైసీపీ వర్గీయుల దాడిని ఎంపీ బస్తిపాటి నాగరాజు ఖండించారు. ఘటన పై పోలీస్ అధికారులతో మాట్లాడిన ఎంపీ దాడికి పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాట్సాప్ స్టేటస్ లో తెలుగుదేశం పార్టీ నాయకుల వీడియోలు, ఫోటోలు పెట్టుకుంటున్నారంటూ టీడీపీ కార్యకర్తలు నర్సిరెడ్డి, యంకన్న, నాగిరెడ్డి పై వైసీపీ వర్గీయలు వేట కొడవళ్ళతో దాడి చేయడం సిగ్గు చేటన్నారు. బాధితులకు పార్టీ అండగా ఉంటుందన్న ఎంపీ హామీ ఇచ్చారు. వైకాపా నాయకులు , కార్యకర్తలు ఇప్పుటికైనా టీడీపీ వర్గీయుల పై దాడులను మానుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# 6వ తేదీ ఛలో విజయవాడ




మనగళం, కర్నూలు సిటీ : పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు రూ.6వేల 400 కోట్లు నిధులు వెంటనే విడుదల చేయాలని, విద్యారంగంలో నెలకొని సమస్యలు పరిష్కారానికి ఈ నెల 6వ తేదీ ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు సాయి ఉదయ్, రంగప్ప పేర్కొన్నారు. గురువారం కర్నూలు నగరంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ముందుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ. జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ విద్యార్థులందరికీ ఫీజు రియంబర్మెంట్ అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో ఉంటూ చదువుకొనే విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంపుదల చేయాలని, ప్రతి నెలా రూ. 3 వేలు అందజేయాలని, పెండింగ్ మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలన్నారు.ఎయిడెడ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, యూనివర్సిటీ అధ్యాపక పోస్టులు భర్తీతో పాటు ఖాళీ వీసీ పోస్టులు కూడ భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర్ నాయకులు ఆర్యన్, పృధ్వి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.


# యూరియాను పక్కదారి పట్టిస్తే క్రిమినల్ కేసులు

- అధికారులు పొరపాట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవు
- రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ సజావుగా జరగాలి
- యూరియా తగినంత లభ్యంగా ఉంది..రైతులు ఆందోళన చెందవద్దు
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : యూరియా ను పక్కదారి పట్టిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అలాగే అధికారులు పొరపాట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని, రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం సబ్ కలెక్టర్, ఆర్డీవోలు,వ్యవసాయ శాఖ అధికారులు, డీఎస్పీ లు, తహసీల్దార్లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి యూరియా పంపిణీ పై నిన్న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారని తెలిపారు. జిల్లాలో యూరియా సరఫరా, పంపిణీ కి సంబంధించి ప్రత్యేక నిఘా, పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. కంట్రోల్ రూమ్ కూడా ఓపెన్ చేశామని, ఫోన్ ద్వారా రైతులు ఏమైనా సమస్యలు తెలిపితే, వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో యూరియా పక్కదారి పట్టకుండా ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్పోస్టులలో నిఘా ఉంచామని, ఇందుకు సంబంధించి క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 1329 టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ రోజు 904 టన్నుల యూరియా వచ్చిందని, ఆరవ తేదీలోపు 2,600 టన్నులు, తదుపరి మరో 2,600 టన్నులు మొత్తం 6,104 టన్నుల యూరియా జిల్లాకు రానుందని, రైతులు ఆందోళన చెందనవసరం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. యూరియా ను మొదట రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని, తదుపరి పీఏసీఎస్ లో పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కౌతాళం, హొళగుంద, ఆదోని, మంత్రాలయం, కోడుమూరు,కోసిగి, ఆలూరు, పత్తికొండ, సి.బెళగల్ మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడారు.. ఈ మండలాల్లో సమస్యలు వస్తున్నాయని, పంపిణీ సాఫీగా జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. టెలికాన్ ఫ్రెండ్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారులకు సౌకర్యంగా రూపొందించాలి



- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు ట్రిపుల్ ఐటీ డీఎం విద్యా సంస్థ ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థను వినియోగదారులకు సౌకర్యంగా ఉండేలా రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని తన క్యాంప్ కార్యాలయంలో ట్రిపుల్ ఐటీ డీఎం ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ కు సంబంధించిన ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు ట్రిపుల్ ఐటీ డీఎం ప్రొఫెసర్లు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ వ్యవస్థను రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రదర్శనను పరిశీలించి, త్వరలోనే పూర్తిస్థాయిలో ఈ వ్యవస్థను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇన్ బిల్ట్ మైక్రోఫోన్, స్పీకర్ సౌకర్యం, తక్కువ శబ్దం కలిగిన ప్రొఫె ల్లర్లతో డ్రోన్ ను రూపొందించేలా ప్రయత్నం చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే, సాధ్యమైతే డ్రోన్ పరిమాణాన్ని మరింత సన్నగా సమర్థవంతంగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తక్షణ వైద్య సదుపాయం అందించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. ఘటనా స్థలంలోనూ, ఆసుపత్రికి వెళ్తున్న సమయంలోను రోగుల పరిస్థితిని వైద్యులు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేసి, వైద్య సేవలు అందించేందుకు ఈ వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ వ్యవస్థ వైద్యులు, ఆసుపత్రుల మధ్య రియల్ టైం కమ్యూనికేషన్ నెట్వర్క్ ఏర్పరుస్తుందన్నారు. అత్యవసర హెచ్చరికలు, గ్రీన్ ఛానల్ సమయంలో అంబులెన్స్ కు రూట్ క్లియర్ చేసేందుకు కూడా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థను రూపొందిస్తున్న ట్రిపుల్ ఐటీ డీఎం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ కె కృష్ణ నాయక్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. రవికుమార్, రాయలసీమ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిఫా అంజుమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్నూలు మండలం నెడ్జురూ గ్రామంలో జనసేన పార్టీ కండువా కప్పుకున్న మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య




మన గళం కర్నూలు: కోడుమూరు నియోజవర్గం కర్నూలు మండల నెడ్జురూ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య సంధ్య విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ లో చేరారు ఈ సందర్భంగా సంధ్య విక్రమ్ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈశ్వరయ్య మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధనమే ధ్యేయంగా పని చేస్తాం అని తెలియజేశారు సంధ్యా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి నియోజవర్గం లో ముఖ్య నాయకులు ఏకతాటి పై రావడం శుభసూచకం అని అన్నారు కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరిస్తూ పార్టీని అన్నివిధాలుగా బలపరుచుకుంటాం అని ఆయన తెలియజేశారు ఇంకా పార్టీని బలపరచడానికి అనేక మంది నాయకులు చేరడానికి సిద్ధంగా ఉన్నారు అని త్వరలోనే భారీ చేరికలు ఉన్నాయి అని ఆయన తెలియజేశారు

# ఈఎఫ్టీఏతో భారత్ స్వేచ్ఛా వాణిజ్యం




మన గళం,యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఈఎఫ్టీఏ)తో భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అక్టోబర్ ఒక్కటో తేది నుంచి అమల్లోకి రానుందని స్విట్జర్లాండ్ బుధవారం ప్రకటించింది. ఇది భాగస్వామ్యం దేశాల సమాగ్రాభివృద్ధికి దోహదం చేయడంతో పాటుగా చట్టబద్ధమైన నిబంధనలను కలిగి ఉందని పేర్కొంది. ఈఎఫ్టీఏ బ్లాక్లో ఐస్లాండ్, లీచ్టెన్స్టీన్, నార్వే, స్విట్జర్లాండ్ దేశాలున్నాయి. 2024 మార్చిలో ఇరుపక్షాలు ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్నర్షిప్ అగ్రిమెంట్పై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందంలో భాగంగా భారత్లో వచ్చే 15 సంవత్సరాలలో ఈఎఫ్టీఏ 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. మొదటి 10 సంవత్సరాలలో 50 బిలియన్ డాలర్లు, తదుపరి 5 సంవత్సరాలలో మరో 50 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా రానున్నాయి. ఈ పెట్టుబడితో భారత్లో 10 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా. ఈ తరహా నిబంధన భారతదేశ వాణిజ్య ఒప్పందాలలో తొలిసారి చోటు చేసుకుంది. దీనికి బదులుగా భారతదేశం స్విస్ వాచీలు, చాక్లెట్లు, కట్ అండ్ పాలిష్డ్ డైమండ్స్ తదితర ఇఫ్టిఏ ఎగుమతులపై సుంకాలను తగ్గించడం లేదా తొలగించడానికి అంగీకరించింది. ”ఇది స్విస్ వస్తువులు, సేవలకు భారతీయ మార్కెట్కు మెరుగైన ప్రవేశాన్ని అందిస్తుంది. మా ఉత్పత్తులకు భారత్ మెరుగైన మార్కెట్ అవకాశాలను కలిపిస్తుంది. తమ ఎగుమతులలో ఔషధ ఉత్పత్తులు, యంత్రాలు, ఆప్టికల్ ఇన్స్ట్రుమెంట్లు, వాచీలు, ప్రాసెస్ చేసిన వ్యవసాయ ఉత్పత్తులు ఉన్నాయి.” అని స్విట్జర్లాండ్ తెలిపింది. ”ఈ ఒప్పందంతో సంబంధం ఉన్న భాగస్వామ్య దేశాల పర్యావరణ, కార్మిక చట్టాలు లేదా అంతర్జాతీయ పర్యావరణ, సామాజిక చట్టాలు ఉల్లంఘించకుండా చూస్తుంది.” అని స్విట్జర్లాండ్ తెలిపింది.

# మెడికల్ కళాశాల విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తాం

- చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
- రూ 8.70 లక్షలతో నిర్మించిన ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాల





మనగళం, నంద్యాల: నంద్యాల మెడికల్ కళాశాలలోని విద్యార్థులకు చక్కటి తరగతి గదులు, హాస్టల్ వసతులు వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 8.70 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆర్వో ప్లాంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల నూతన జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కేసీ కెనాల్ మెడికల్ కళాశాలలో లోపల వెళుతోందని, ఆ ప్రాంతంలో గ్రీనరీ ఏర్పాటు తో పాటు బెంచీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి దాదాపు 40 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఈ కార్యక్రమాన్ని 15 రోజుల లోపల పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మంచి ఫ్యాకల్టీలు ఉన్నారని, వీరందరూ విద్యార్థులకు చక్కటి విద్యను అందించి వారికి మంచి భవిష్యత్తు కల్పించాలన్నారు. అదేవిధంగాప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వాటర్ ప్లాంట్ జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి ఎంతోమంది పేదలు ప్రభుత్వాసుపత్రికి వస్తుంటారని, వైద్యులు రోగులకు మెరుగైన వైద్యం అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా కలెక్టర్ ను కలిసిన డీటీఓ



మనగళం, నంద్యాల : నంద్యాల జిల్లా, జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జీవీ శివారెడ్డి గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్కు ఓ పూల మొక్క అందజేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వాహనచోదకులు, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగహన సదస్సులు నిర్వహించి చైతన్య పరచాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టిఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్ని తగలబెట్టి తండ్రి ఆత్మహత్య





మనగలం : శ్రీశైలం లెఫ్ట్ : ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం బోయపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మండలంలోని పెద్దాపూర్ గ్రామ సమీపంలో క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కుటుంబకలహాలతో గత నెల 30 న తన ముగ్గురు పిల్లలు మోక్షిత 8, వర్షిణి 6, శివదర్మ 4తో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరిన గుత్తా వెంకటేశ్వర్లు 35 శ్రీశైలం మీదుగా హైదరాబాద్ వెళ్లే దారిలో వచ్చాడు. ఈ క్రమంలో హాజీపూర్ సమీపంలో ముగ్గురు పిల్లలతో కనిపించిన వెంకటేశ్వర్లు కోనేటిపురం టోల్ప్లాజా వద్ద పెద్దకూతురు కనిపించింది. ఈ క్రమంలో పిల్లల ఆచూకీ కొరకు పోలీసులు సీసీ కెమెరాల ద్వారా గాలింపు చేపట్టారు. గురువారం ఉప్పునుంతల మండలం సూర్యాతండ వద్ద వర్షిణి, శివ ధర్మ, కల్వకుర్తి మండలం తాండ్ర వద్ద మోక్షిత మృతదేహాలు కనిపించాయి. కన్న తండ్రే తన పిల్లలను చంపి పెట్రోల్ పోసి తగలపెట్టినట్లు తెలుస్తుంది.

# స్విగ్గీ ప్లాట్‌ఫాం ఫీ పెంపు





మన గళం, దేశీయ దిగ్గజ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థలు తమ యూజర్లకు ఊహించని షాకులిస్తున్నాయి. జొమాటో ప్లాట్ ఫాం ఫీజు పెంచిన మరుసటి రోజునే స్విగ్గీ సైతం పెంపు ప్రకటన చేసింది. ఫుడ్ డెలివరీ బిజినెస్ ప్లాట్ ఫాం ఫీ పెంచుతున్నట్లు తాజాగా ప్రకటించింది. అంతేకాదు గడిచిన 15 రోజుల్లోనే రెండోసారి ఈ ప్లాట్ ఫామ్ ఫీజు పెంచడం ఆన్‌లైన్ ఫుడ్ లవర్స్‌కి ఊహించని షాక్ అని చెప్పవచ్చు. ప్రస్తుతం స్విగ్గీలో ప్లాట్ ఫాం ఫీజును రూ.15కు పెంచింది. అయితే ఎంపిక చేసిన మార్కెట్లకే ఈ పెంపు వర్తిస్తుందని తెలిపి స్వల్ప ఊరట కల్పించింది. ఆగస్టు 14, 2025 రోజునే ప్లాట్ ఫాం ఫీ రూ.12 నుంచి రూ.14కు పెంచిన సంగతి తెలిసిందే. పక్షం రోజుల్లోనే మరో రూ.1 పెంచడం గమనార్హం.ఫుడ్ డెలివరీ ఆర్డర్లపై స్విగ్గీ, జొమాటో వంటి ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్స్ ఈ ఛార్జీలను విధిస్తున్నాయి. ప్రస్తుతం సిగ్గీలో ఈ ఫీజు 15కు చేరింది. అయితే, ఇందులోనే వస్తు సేవల పన్ను జీఎస్టీ సైతం కలిసి ఉంటుంది. స్విగ్గీ ప్రత్యర్థి సంస్థ అయిన జొమాటో సెప్టెంబర్ 2వ తేదీ మంగళవారం నుంచే ప్లాట్ ఫాం ఫీజును రూ.10 నుంచి రూ.12కు పెంచింది. ఈ పండుగల సీజన్‌లో డిమాండ్ ఉంటుందన్న అంచనాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇందులో జీఎస్టీ ఉండదని తెలిపింది. అంటే పన్నులు అదనంగా చెల్లించాల్సి వస్తుంది.దిగ్గజ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ తొలిసారి 2023, ఏప్రిల్ నెలలో ప్లాట్ ఫాం ఫీజు రూ.2 అమలులోకి తెచ్చింది. దానిని క్రమంగా రూ.12కు పెంచుతూ వచ్చింది. జొమాటో సైతం ఇదే విధానాన్ని అవలంభించింది. చివరి సారిగా జొమాటో 2024, అక్టోబర్‌లో మార్చింది. దాదాపు ఏడాది తర్వాత మళ్లీ ప్లాట్ ఫాం ఫీజులను జొమాటో సవరించింది. అయితే, స్విగ్గీ మాత్రం 15 రోజుల్లోనే మార్చడం గమనార్హం. ఈ అగ్రిగేటర్ ప్లాట్‌ఫామ్స్‌లో సగటు ఆర్డర్ విలువ రూ.500-600 మధ్య ఉంటోంది. దీంతో పోలిస్తే ఈ ప్లాట్ ఫాం ఫీజు అనేది చాలా తక్కువగా విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, తాజా పెంపుపై స్విగ్గీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. మరోవైపు.. ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో కంపెనీ నెట్ లాస్ రూ.1197 కోట్లకు చేరింది. క్విక్ కామర్స్ బిజినెస్ ఇన్‌స్టా మార్ట్‌లో భారీగా పెట్టుబడులు పెట్టిన క్రమంలో కంపెనీ నష్టం రెండింతలైనట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో ప్లాట్ ఫామ్ ఫీ పెంచినట్లు సమాచారం.

# ఊపందుకున్న భారత స్టాక్ మార్కెట్లు



మన గళం,బుధవారం భారత స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి, జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ప్రారంభం కావడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ గణనీయంగా పెరిగింది. బీఎస్ఈ సెన్సెక్స్ 409.83 పాయింట్లు ఎగసి 80,567.71 వద్ద స్థిరపడగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 135.45 పాయింట్ల లాభంతో 24,715.05 వద్ద ముగిసింది. అనుకూలమైన విధాన నిర్ణయాలపై ఆశలు, ముఖ్య రంగాలను ఉత్తేజపరిచి, మొత్తం మార్కెట్ లాభాలకు దోహదపడ్డాయి. మెటల్ రంగ షేర్లు ఈ ర్యాలీకి నాయకత్వం వహించాయి, టాటా స్టీల్, హిందాల్కో, మరియు జేఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి కంపెనీలు నిఫ్టీలో అగ్రగామిగా నిలిచాయి. పారిశ్రామిక మరియు కమోడిటీ ఆధారిత రంగాలపై మార్కెట్ విశ్వాసాన్ని ఈ షేర్ల బలమైన ప్రదర్శన స్పష్టం చేసింది. జీఎస్టీ కౌన్సిల్ చర్చలు ఆర్థిక కార్యకలాపాలను మరింత ఉత్తేజపరిచే సంస్కరణలను తీసుకురావచ్చునే అంచనాలతో ఇన్వెస్టర్లు సానుకూలంగా స్పందించారు. అయితే, అన్ని షేర్లూ ఈ లాభాల్లో భాగం కాలేదు. ఇన్ఫోసిస్, నెస్లే, మరియు హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ షేర్లు నష్టాలను చవిచూశాయి, ఇది రంగ-నిర్దిష్ట సవాళ్లను లేదా ఇటీవలి ర్యాలీల తర్వాత లాభాల స్వీకరణను సూచిస్తుంది. అయినప్పటికీ, ఇతర బలమైన షేర్లలో గట్టి కొనుగోళ్లు మరియు సానుకూల అంతర్జాతీయ సంకేతాలతో మార్కెట్ తన ఊర్ధ్వ గతిని కొనసాగించింది. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కొనసాగుతున్నందున, ఆర్థిక వృద్ధిని మరింత పెంచే విధాన ప్రకటనలపై మార్కెట్ పాల్గొనేవారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ మరియు దేశీయ ఆర్థిక సూచికలు సహాయకరంగా ఉంటే, ప్రస్తుత బుల్లిష్ సెంటిమెంట్ కొనసాగవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మార్కెట్ భవిష్యత్తు దిశను తెలుసుకోవడానికి ఇన్వెస్టర్లు ఈ సమావేశ ఫలితాలను దగ్గరగా పరిశీలిస్తారు.

# సామాన్యులకు జీఎస్టీ బొనాంజా




మన గళం,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఢిల్లీలో జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీలో కేంద్రం ప్రతిపాదించిన జీఎస్టీ సంస్కరణలలో భాగంగా ప్రస్తుతం ఉన్న 12%, 28% పన్ను శ్లాబులను తొలగించి, రెండు శ్లాబులు మాత్రమే కొనసాగించనున్నారు. సవరించిన కొత్త రేట్లు ఈ నెల 22 నుంచే అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించారు. లగ్జరీ వస్తువులపై మాత్రం 40 శాతం పన్ను విధించాలని నిర్ణయించారు. కౌన్సిల్ సమాచేశం తర్వాత మీడియాతో మాట్లాడిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. జీఎస్టీ వ్యవస్థలో 2 శ్లాబులను మాత్రమే ఉంచాలని నిర్ణయించాం. దీనివల్ల రైతులు, సామాన్యులకు ప్రయోజనాలు లభిస్తాయి. ముఖ్యంగా వ్యవసాయ, వైద్య రంగాలకు ఊరట లభిస్తుంది. సామాన్యులు, పేదలు కొనుగోలు చేసే వస్తువులపై ఇక నుంచి 5 శాతం, మిగిలిన వాటిపై 18 శాతం జీఎస్టీ ఉంటుందని చెప్పారు. సమావేశంలో తీసుకున్న పూర్తి నిర్ణయాలను గురువారం బహిరంగంగా ప్రకటించే అవకాశం ఉంది. ప్రస్తుతం 5, 12, 18, 28 శాతాల శ్లాబులతో ఉన్న జీఎస్టీ చట్టాన్ని మరింత సులభతరం చేస్తూ ప్రభుత్వం కేవలం రెండు ప్రధాన 5%, 18% శ్లాబులుగా మార్చింది. కొన్ని రకాల ఉత్పత్తులు, లగ్జరీ వస్తువులపై మాత్రం 40 శాతం జీఎస్టీ ఉంటుంది. ఈ నిర్ణయంతో అనేక వస్తువులపై పన్ను భారం తగ్గుతుంది.

# యూరియా కొరతపై రైతులకు మద్దతుగా కర్నూలు ఆర్డీవోకు వినతిపత్రం ఈ నెల 9 అందచేయనున్న వైఎస్ఆర్సిపి శ్రేణులు

మన గళం కోడుమూరు: యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే కూటమి ప్రభుత్వం ఏమి చేస్తుంది చంద్రబాబు రైతులను గాలికి వదిలేసారురైతులు యూరియా కోసం రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తుంటే ఈ చంద్రబాబు ప్రభుత్వం ఏమి చేస్తుంది ఈ కూటమి ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టేందుకే రైతుల మద్దతుగా మా వైఎస్ఆర్సీపీ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఈ సందర్భంగా తెలియజేశారు యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం ఏమి చేస్తుందని వారు అన్నారు కోడుమూరు మండల వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో మాజీ కుడా చైర్మన్ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మాట అనుసారంగా రైతు విభాగం నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు వైఫల్యాలు, చంద్రబాబు చేసిన సూపర్ సిక్స్ పథకాలపై, రైతులు యూరియా సంచుల కోసం ఎంత ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది కానీ చంద్రబాబు మాత్రం రైతులకు గాలికి వదిలేసారు మా జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉన్న పార్టీ మా వైఎస్ఆర్సీపీ పార్టీ అని. రైతులు ప్రతి పంటలకు మద్దతు ధర కల్పించిన ఏకైక పార్టీ మా వైసీపీ పార్టీ అని అన్నారు. అలాంటిది చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక రైతులకు ఒక్క సంచి కూడా యూరియా ఇవ్వలేదు ఇంకా రైతులకు గిట్టుబాటు ధరలు ఏమి ఇస్తుంది రైతులకు సబ్సిడీలు ఎక్కడికి పోయాయి ఇలా చంద్రబాబు ప్రతి రైతును మోసం చేస్తూ వస్తున్నారని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు ఇప్పటికైనా ఈ చంద్రబాబు ప్రభుత్వం స్పందించి రైతలకు యూరియా కొరత లేకుండా చేయాలని లేకపోతే మా వైఎస్ఆర్సీపీ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ నెల 9 వ తేదీన కర్నూలు లో జరగబోయే రైతు సమస్యలపై చేస్తున్న ర్యాలీని విజయవంతం చేయవలసిందిగా కోడుమూరు నియోజకవర్గం లోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు ప్రతి ఒక్కరు భారీ ఎత్తున పాల్గొనవలసిందిగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రఘునాథరెడ్డి, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బంగారు కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఎల్లారెడ్డి, కోడుమూరు నియోజవర్గ రైతు విభాగం అధ్యక్షులు నరసింహులు, కోడుమూరు నియోజవర్గ యువజన విభాగం అధ్యక్షులు ఎంకే వెంకటేష్, జిల్లా కార్యదర్శి శివ రాముడు, వైఎస్ఆర్సీపీ పార్టీ మండల కన్వీనర్లు, రమేష్ నాయుడు, సోమశేఖర్ రెడ్డి, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు



# సంపాదకీయం

మానవ మహోపకారి ప్రవక్త ముహమ్మద్

అరబ్బుల మత, రాజు కీయ నాయకుడు, ఇస్లాం చివరి ప్రవక్త ముహమ్మద్ లేదా మహమ్మద్. ముస్లింలు ఇస్లాంను, ఏకేశ్వరో పాసక మతముల ప్రకటనలో చివరి మెట్టుగా భావిస్తారు. ఇస్లాం పరంపర ఆదామ్ ప్రవక్తతో ప్రారంభ మైనది. అనేక ప్రవక్తల గొలుసు క్రమంలో మహమ్మద్ చివరివారు. ముస్లిమేతరులు సాధారణంగా మహమ్మద్ ను ఇస్లాం మత స్థాపకునిగా భావిస్తారు. కాని ఇస్లాం మతం ప్రారంభమైంది ఆది పురుషుడైన ఆదమ్ ప్రవక్తతో అని విశ్వాసం. సాంప్రదాయ ముస్లిం జీవితకర్తల ప్రకారం మహమ్మద్ సి.570లో మక్కాలో జన్మించి, 8వ జూన్, 632లో మదీనాలో పరమ పదించారు. మక్కా, మదీనా రెండూ అరేబియన్ ద్వీపకల్పం లోనివే. ఖురాన్ లో "ముహమ్మద్ " అని పేర్కొన బడింది. ముహమ్మద్ అనే పదానికి అరబ్బీ మూలం హమ్ (హ మ్ ద్) అర్థం. హమ్ ద్ పదానికి ము చేర్చిన ముహమ్మద్ అగును. అంటే శ్లాఘించ బడిన వాడు లేదా కీర్తించ బడినవాడు అని అర్థం. ఈ పేరునే ముహమ్మద్, మొహమ్మద్, మహమ్మద్, మహమ్మదు అని రాస్తారు. టర్కీవాసులు మహ్మెట్ లేదా మహమెట్ అని, అహ్మద్ అనీ పలుకుతారు. మహమ్మద్ తొలి ముస్లిం మూల నివేదిక ప్రకారం 611లో 40 ఏళ్ళ వయసులో హిరా గుహలో ధ్యానం చేస్తుండగా, దివ్య దృష్టిని పొందారు. ఈ విషయాన్ని సమీప వ్యక్తులకు వర్ణిస్తుండగా, దేవ దూత జిబ్రాయీల్ ఆయనకు కనిపించి, ఖురాన్ ప్రవచనాలను గుర్తు పెట్టుకుని, ఇతరులకు బోధిం చమని అల్లాహ్ ఆదేశించినట్లు చెపుతారు. మహమ్మద్, అరబ్బులకు తెలిసిన జుడాయిజమ్ (యూద మతము)ను కాని క్రైస్తవ మతాన్ని కాని పూర్తిగా తిరస్కరించ లేదు. ఇబ్రాహీం ప్రవక్త అవలంబించిన ఇస్లాం మత మును ప్రకటిస్తున్నానని చాటారు. తక్కువ సమ యంలోనే అనేకుల విశ్వాసం పొందినా, విగ్రహారా ధనావలంబీకులైన అరబ్ తెగల ద్వేషాన్ని తప్పించు కోవడానికి తాత్కాలికంగా 622లో మక్కా నుండి వలస వెళ్ళి, తన సహచరులతో కలిసి యస్రిబ్ (నేటి మదీనా)లో స్థిరపడినారు. ఇక్కడే మహమ్మద్ తొలి ముస్లిం సముదాయమును స్థాపించి, నాయకులైనారు. తర్వాత ఖురేషులు మరియు మదీనా వాసులైన విశ్వాసులకు మధ్య జరిగిన యుద్ధంలో మహమ్మద్, ఆయన అనుచరులు విజయం సాధించారు. మహమ్మద్ మృతి చెందే నాటికి అరేబియా ద్వీప కల్పాన్ని సమైక్య పరిచి, ఉత్తరాన సిరియా మరియు పాలస్తీనా ప్రాంతాలలో ఇస్లాంను వ్యాపింప చేశారు. మహమ్మద్ తర్వాత ఖలీఫాల నేతృత్వంలో ఇస్లామీయ సామ్రాజ్యం పాలస్తీనా సిరియా, ఇరాక్, ఇరాన్, ఈజిప్టు, ఉత్తర ఆఫ్రికా, స్పెయిన్ దేశాలకు వ్యాపించింది. ముస్లింలు, ముస్లి మేతరుల మధ్య వర్తక సంబంధాలు, మత ప్రచార కార్య కలాపాలు మహమ్మద్ ప్రవచించిన మతాన్ని భూమి నలు చెరగులా వ్యాప్తి చెందించడానికి దోహద పడ్డాయి. ముహమ్మద్ జీవితాన్ని గురించి ఖురాన్, సీరత్ హదీస్ సేకరణలు తెలుపు తున్నాయి. హదిత్ సేకరణలలో ముహమ్మద్ జీవితానికి సంబంధించి అనేక అప్రామాణిక సాంప్రదాయాలు ముస్లిం ముస్లిమేతర పండితులు ఏకగ్రీవంగా అంగీకరిస్తారు. అయితే ముహమ్మద్ చారిత్రక, జీవిత విశే షాలను మాత్రం అందరూ అంగీకరిస్తారు. 20 ఏప్రిల్, 570 లో రబీ అల్-అవ్వాల్ పన్నెండవ రోజు మక్కాలో ప్రవక్త ముహమ్మద్ జన్మించారని కొందరు ముస్లింలు నమ్ముతారు. షియాల ప్రకారం 26 ఏప్రిల్ 571గా భావిస్తారు. ముహమ్మదు ప్రవక్త కొన్నిరోజులు అనారోగ్యం పాలయ్యారు, తదనంతరం 63 సంవత్సరాల వయస్సులో మదీనా నగరంలో 8 జూన్ 632 సోమవారం పరమ పదించారు. మహమ్మదు ప్రవక్త, చాలా సంవత్సరాలు వర్తకుడుగాను, ప్రబోధకుడి గానూ గడిపారు. తాను కరవాలాన్ని చేబట్టింది కేవలం 10 సంవత్సరాలు మాత్రమే. అదియూ స్వీయ , ముస్లింల రక్షణకొరకు మాత్రమే యుద్ధాలు చేశారు. కొద్దిమంది గల సేనతో, అరకొర ఆయుధాలతో యుద్ధాలు చేసి విజయం పొందడం వీరి విశ్వాస పటుత్వానికి , అల్లాహ్ దయకు ప్రతీక. 622లో ముహమ్మద్ మక్కావీడి మదీనాకు వలస వెళ్ళారు. ఈ వలస తేదీతోనే ఇస్లామీయ క్యాలెండర్ యొక్క మొదటి సంవత్సరం ప్రారంభం అవుతుంది. ఈ శకానికే హిజ్రీ శకం అంటారు. ఇస్లామిక్ క్యాలెండర్లో రబీ ఉల్ అవాల్ 3 వ నెల, దీనిని హిజ్రీ క్యాలెండర్ అని కూడా పిలుస్తారు. అరబిక్‌లో, "రబ్బీ" అనే పదానికి వసంతం అని, "అల్ అవ్వాల్" అంటే మొదటిది అని అర్థం. అందువల్ల రబ్బీ ఉల్ అవ్వాల్ మొత్తంగా 'ది ఫస్ట్ స్ప్రింగ్' గా అనువదించారు. రబీ ఉల్ అవాల్ ఇస్లామిక్ చరిత్రలో అత్యంత ముఖ్యమైన నెల. పవిత్ర ప్రవక్త మొహమ్మద్ (స) జన్మించడం ద్వారా ఈ నెలకు ప్రాముఖ్యత చేకూరింది. ఇది మానవ చరిత్రలో అత్యంత ముఖ్యమైన మరియు గొప్ప సంఘటన. కాబట్టి, ఈ నెలను ప్రవక్త (స) పుట్టిన నెల అని పిలుస్తారు. మహమ్మద్ ప్రవక్త పేరు ఉచ్ఛరించి నపుడు సల్లల్లాహు అలైహి వస ల్లమ్ (అతని మీద శాంతి కలుగుగాక) అని పలు కుతారు. ముస్లింలు మహమ్మద్ ప్రవక్త జన్మ దినాన్ని మీలాద్ - ఉన్ - నబీగా జరుపు కుంటారు.

## ఆర్యవైశ్యులను గుర్తించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు : ఆర్యవైశ్యులు.



మన గళం బనగానపల్లె : కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులను గుర్తించి ఉమ్మడి కర్నూలు,నంద్యాల జిల్లాలకు చెందిన నగరూరు రాఘవేంద్ర ను ఆంధ్ర ప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా కర్నూలు కు చెందిన నగరూరు రాఘవేంద్ర ను గుర్తించి ఎన్నుకున్న సందర్భంగా నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణానికి చెందిన గీత హస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గాదం శెట్టి రవికుమార్, బనగానపల్లె పట్టణ మాజీ మండి మర్చంట్ అధ్యక్షుడు సముద్రాల చక్రపాణి, అడ్వకేట్ మల్లెల నరసింహ ప్రతాప్ ,బనగానపల్లె పట్టణ మాజీ రోటరీ క్లబ్ కార్యదర్శి వేముల మురళీ సంతోషం వ్యక్తం చేశారు. ఇలాగే ప్రభుత్వం ఆర్యవైశ్యులను గుర్తించాలని వారు కోరారు.


## వెల్దుర్తిలో క్షుద్ర పూజల కలకలం



మన గళం వెల్దుర్తి వెల్దుర్తి పట్టణంలో అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేసినట్లు స్థానికులు గుర్తించారు. ఆర్ఎంపి ప్రథమ చికిత్స ఆసుపత్రి వద్దకుంకుమ, కోడిగుడ్లు, టమాటాలు, నిమ్మకాయలు, పడి ఉండడంతో పట్టణ ప్రజల్లో భయాందోళన నెలకొంది. బాలుర జెడ్పీహెచ్ పాఠశాల సమీపంలో ఉండడంతో విద్యార్థులు భయాందోళన గురయ్యారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోట్ల





మన గళండోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవనీయులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్యాపిలి మండలం చిన్న పూజర్ల గ్రామానికి చెందిన తండ్రి%-%కొడుకులు పుల్లాసి విజయుడు మరియు పుల్లాసి ప్రసాద్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాదకర సంఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి మృతదేహాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు సభ్యులు ఒకేసారి ప్రాణాలు కోల్పోవడం చాలా పెద్ద విషాదం. వారి కుటుంబానికి కలిగిన ఈ లోటు ఎప్పటికీ భర్తీ కానిది. కోట్ల కుటుంబం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుంది.అవసరమైన అన్ని రకాల సహాయం అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని అన్నారు. ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను ప్రత్యక్షంగా కలుసుకొని పరామర్శించి, ఆర్థిక సహాయం చేసి,వారిని ధైర్యం చెప్పారు. ఈ కష్టసమయంలో వారి కుటుంబానికి అండగా నిలబడతామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, ప్రభుత్వ మరియు వ్యక్తిగత స్థాయిలో అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, బాధిత కుటుంబానికి ఈ తీవ్ర విషాదాన్ని భరించే శక్తి కలగాలని ఎమ్మెల్యే ప్రార్థించారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను భర్తరాఫ్ చేయాలి సిపిఎం డిమాండ్




మన గళం గూడూరు: అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లి గ్రామంలో సోలార్ పరిశ్రమకు సేకరించిన భూముల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పర్యటన చేస్తున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి ఫోన్ చేసి గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దూషించడం చాలా దుర్మార్గమని, కూటమి ప్రభుత్వంలో ఇలాంటి వాటికి తావులేవన్న సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే రైతులకు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి కి వెంటనే క్షమాపణ చెప్పి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, అతనిపైన కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జే, మోహన్, సిఐటియు మండల నాయకులు కే రాజశేఖర్, రైతు సంఘం నాయకులు మద్దిలేటిలు డిమాండ్ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులకు నష్టం కలిగించే విధంగా చర్యలు చేపడుతున్నాడని జగన్ మోహన్ రెడ్డి పైన ప్రచారం నిర్వహించి నేడు రైతుల భూములను అప్పనంగా సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టుల కోసం బలవంతంగా భూసేకరణ చేసి రైతులను ఎమ్మెల్యే భయభ్రాంతులకు గురిచేయడం చాలా దుర్మార్గమని అక్కడికి వెళ్లిన రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి అధికార దాహంతో గుమ్మనూరు జయరాం ఫోన్ చేసి బెదిరించడం దుర్మార్గమని గతంలో గుమ్మనూరు జయరాం పైన అనేక రకాలుగా ఆరోపణలు ఉన్నాయని ఇటువంటి దుర్మార్గుడు ప్రజాసేవలో కొనసాగడం సరైనది కాద ని ప్రజలు ఓట్లేసి గెలిపించుకుని, ఇచ్చిన మాటల కోసం కట్టుబడి ఉండాలి తప్ప ఎవరైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరిన వారిని బెదిరించే దుర్మార్గుడిని ఇంకా పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదని వెంటనే కూటమి ప్రభుత్వం నిజంగా రైతుల పక్షపాతిగా ఉంటుందో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పక్షాన ఉంటుందో తెల్చుకోవాలని రాబోయే కాలంలో గుమ్మనూరు జయరాం లాంటి వ్యక్తులకు అండగా ఉంటున్న కూటమి ప్రభుత్వానికి రైతులు, ప్రజలు కార్మికులు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. రైతులకు న్యాయం చేయాలని నిరంతరం రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న ప్రభాకర్ రెడ్డి అధికారం ఉందని అహంభావంతో ఫోన్ చేసి బెదిరించడం ఏంటని ఇలాంటి దుర్మార్గులకు కూటమి ప్రభుత్వం అండగా ఉండడం అంటే రైతులను విస్మరించడమేనని గుమ్మనూరు బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేస్తే ఊరుకునేది లేదని ఈ దుర్ఘటనలు పునరావృతం కాకుండా కూటమి ప్రభుత్వం వెంటనే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పైన కఠిన చర్యలు తీసుకుని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు మరియు సిఐటియు నాయకులు అయ్యవారి మద్దిలేటి, మూలగిరి మద్దిలేటి పాల్గొన్నారు

## నిత్య శ్రమ, నిరంతర కృషితో సర్కార్ కొలువు సాధించిన హసీనాబీ



మన గళం కోడుమూరు: నిత్య కృషి, నిరంతర శ్రమ భర్త సహకారం తో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన హసీనాబీ గృహిణిగా ఉంటూనే ఇంటర్ టిటిసి, డిగ్రీ బి.ఎడ్ పూర్తి చేసి ఉద్యోగం సాధించిన వైనం గూడూరు గ్రామానికి చెందిన ఆమె పదవ తరగతి వరకు చదువుకున్న ఓ సాధారణ మహిళ.లద్దగిరి గ్రామానికి చెందిన అబ్దుల్ సలీంతో వివాహము ఇద్దరు కుమారులు కోడుమూరులో నివాసం ఉంటున్నారు. ఇది ఆమె సాధారణ జీవితం.కానీ ఆమె అంతటితో ఆగిపోలేదు.ఆమె భర్త ఉపాధ్యాయుడైన అబ్దుల్ సలీం సహకారంతో తన జీవితంలో రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించింది. సార్వత్రిక విద్య విభాగంలో ఓపెన్ ఇంటర్ పూర్తి చేసింది. కోడుమూరు లోని రాఘవరం డి.ఎడ్ కళాశాలలో టిటిసి పూర్తి చేసింది.రాయలసీమ యూనివర్సిటీలో దూరవిద్య ద్వారా బిఏ పూర్తి చేసి కోడుమూరులోని సత్యం బి.ఎడ్ కళాశాలలో బీఈడీ పూర్తి చేసుకున్నారు.ఉద్యోగ బాధ్యతలకు వెళ్లే భర్త,ఇద్దరు పిల్లల ఆలనా పాలన చూసుకుంటూ ఆరోగ్యం బాగా లేకున్నా విద్యా రంగంలో ఉపాధ్యాయురాలిగా పనిచేయాలనే ఆకాంక్షతో తన భర్తను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ప్రేరణ సంపూర్ణ సహకారంతో ఎలాంటి శిక్షణ తీసుకోకుండా 2025డీఎస్సీలో సెకండరీ గ్రేడ్ టీచర్ విభాగంలో 83.43 మార్కులతో ఉద్యోగం సాధించిన హసీనాబి భర్త మార్గ నిర్దేశంతో మేటిగా రాణించి అక్షర వనంలో ఆత్మీయ గురువై అడుగిడనున్నారు కుటుంబ భారాన్ని మోస్తూ ఎటువంటి కోచింగ్ తీసుకోకుండా డీఎస్సీ 2025 లో ఎస్ జి టి సాధించడం గర్వకారణమని భర్త అబ్దుల్ సలీం తో పాటు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు భర్త అబ్దుల్ సలీం 2008 డీఎస్సీ సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఉద్యోగం పొంది ఉద్యోగం చేస్తూనే 2014 డీఎస్సీ లో స్కూల్ అసిస్టెంట్ సోషల్ సాధించారు ప్రస్తుతం గోనెగండ్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోషల్ స్టడీస్ సబ్జెక్టు ఎక్స్పర్ట్ గా ఉన్నారు తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలోనే విద్య ఉపాధ్యాయులు తమ పని చేసే పాఠశాలల్లో పాఠాలు చెబుతారు కానీ తమ పిల్లలను మాత్రం ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తారు అనే ఒక అభిప్రాయం ప్రజల్లో ఉంది కానీ అలాంటి అభిప్రాయానికి భిన్నంగా అబ్దుల్ సలీం హసీనా దంపతులు మాత్రం తమ ఇద్దరు కుమారులను కోడుమూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోనే చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించారు వీరి పెద్ద కుమారుడు సోయబ్ మాలిక్ గత మార్చిలో పదవ తరగతిలో 559 మార్కులు సాధించి పాఠశాలలో సెకండ్ టాపర్ గా నిలిచాడు ప్రస్తుతం తిరుపతిలో డిప్లమో విభాగంలో ఈసీఈ చేస్తున్నాడు వీరి రెండవ కుమారుడు మజహరుల్ మిస్బా అదే ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు మరోపక్క ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయ ఉద్యమంలో కర్నూలు జిల్లా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా కౌన్సిలర్ గా పనిచేస్తున్నారు.

## అనుష్క ఆడియో సరిపోవడం లేదా



మన గళం,ఘాటీ విడుదల రోజుల నుంచి గంటలకు మారిపోయింది. పలు వాయిదాల తర్వాత రిలీజ్ కు రెడీ అయిన ఈ ప్యాన్ ఇండియా మూవీలో అనుష్క టైటిల్ రోల్ చేయడం వల్ల జనంలో ఆసక్తి అయితే కనిపిస్తోంది కానీ అడ్వాన్స్ బుకింగ్స్ ఆ స్థాయిలో లేకపోవడం కొద్దిగా ఆందోళన కలిగిస్తోంది. దర్శకుడు క్రిష్ తెరపై స్వీటీ విశ్వరూపం చూస్తారని బల్లగుద్ది చెబుతున్నారు. నిర్మాతల్లో ఒకరైన రాజీవ్ రెడ్డి ఇదే నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు. యువి క్రియేషన్స్ కావడంతో బడ్జెట్ పరంగా రాజీ లేదని ట్రైలర్ చూస్తే అర్థమైపోయింది. మరి సోషల్ మీడియాలో అంత సౌండ్ లేకపోవడం కొంచెం ఆశ్చర్యం కలిగించే విషయం. అనుష్క బయటికి రాకుండా కేవలం ఆడియో రూపంలో ఇస్తున్న ఇంటర్వ్యూలు, ఛాట్లు సాధారణ ప్రేక్షకుల్లో అంత ఎగ్జైట్ మెంట్ కలిగించడం లేదనేది వాస్తవం. నేరుగా మీడియా కెమెరా ముందుకు వచ్చి మాట్లాడితే ఆ ఇంపాక్ట్ వేరుగా ఉంటుంది. ముఖ్యంగా ఫ్యాన్స్ త్వరగా సొంతం చేసుకుంటారు. లైవ్ కాకపోయినా కనీసం రికార్డెడ్ రూపంలో ఇచ్చినా చాలు సంతోషంగా మురిసిపోతారు. హరిహర వీరమల్లు కోసం పవన్ కళ్యాణ్ కే ప్రమోషన్ తిప్పలు తప్పలేదు. అలాంటిది అనుష్క కనిపించకపోయినా పర్లేదు, వినిపిస్తే అదే మహా ప్రసాదమని మురిసిపోయే పరిస్థితులు వాస్తవంగా లేవు. ఒకవేళ ఉదయం మొదటి షో కాగానే పాజిటివ్ టాక్ వచ్చిందా ఈ డిస్కషన్ మొత్తం దూదిపింజెలా ఎగిరిపోతుంది. కొంచెం అటుఇటు అయినా అనుష్క మీదే మొదటి నింద వస్తుంది. ప్రధాన నగరాలు మినహాయిస్తే ఘాటీకి జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో బుకింగ్స్ ఇంకా ఊపందుకోలేదు. అంటే అనుష్క ఆడియో పూర్తి స్థాయిలో పని చేయలేదు.



## ధనుష్ ధైర్యం చాలా గట్టిది గురూ



మన గళం,: సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ కాంతారకు ప్రీక్వెల్ గా వస్తున్న కాంతార చాప్టర్ 1 ది లెజెండ్ మీద ఏ స్థాయి అంచనాలున్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగు రాష్ట్రాల నుంచే వంద కోట్ల బిజినెస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న నిర్మాతలు ఎంత గ్రాండ్ రిలీజ్ కు ప్లాన్ చేశారో అర్థం చేసుకోవచ్చు. హెూంబాలే ఫిలిమ్స్ కావడంతో డిస్ట్రిబ్యూషన్ పరంగా అన్ని రాష్ట్రాల్లో పెద్ద మద్దతు దక్కనుంది. అన్ని అనుకున్నట్టు జరిగితే కెజిఎఫ్ రికార్డులను దాటేస్తుందనే అంచనాలు బెంగళూరు మీడియాలో బలంగా ఉన్నాయి. అందుకే నేరుగా దీంతో పోటీ పడేందుకు వేరే సినిమాలు సాహసించడం లేదు. కానీ ధనుష్ అదేమీ పట్టించుకోవడం లేదు. తన కొత్త మూవీ ఇడ్లీ కడాయిని కాంతరకు ఒక రోజు ముందే అంటే అక్టోబర్ 1 రిలీజ్ చేయబోతున్నాడు. దసరా పండక్కు ఎట్టి పరిస్థితుల్లో తన సినిమా ఉండాల్సిందేననే టార్గెట్ తో పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసాడు. తమిళనాడు డిప్యూటీ సిఎం ఉదయనిధి స్టాలిన్ అధికారికంగా రెడ్ జాయింట్ ఫిలిమ్స్ సిఈఓగా పదవి స్వీకరించాక ఇడ్లీ కడాయి పంపిణీ ఆ సంస్థ ద్వారానే జరుగనుంది. సో తమిళనాడులో ఎలాంటి చిక్కులు ఉండవు. కానీ అంతే కీలకమైన తెలుగు, కన్నడ మార్కెట్లలో కాంతార లెజెండ్ పోటీని తట్టుకోవడం అంత ఈజీగా ఉండదు. ధనుష్ కి ఇంకో రిస్క్ కూడా ఉంది. దీనికి సరిగ్గా వారం రోజుల ముందు పవన్ కళ్యాణ్ ఓజి వచ్చి థియేటర్లలో ఉంటుంది. దానికి జరిగిన బిజినెస్ కి పెంచిన టికెట్ రేట్లతో కనీసం రెండు వారాలకు పైగా థియేటర్ రన్ దక్కాలి.

# ‘మిరాయ్’ నిర్మాతకు ‘కిష్కింధపురి’ ప్రొడ్యూసర్ పంచ్



మన గళం,ఆగస్టులో తగిలిన ఎదురు దెబ్బల తర్వాత సెప్టెంబరు సినిమాల మీద ఆశతో ఉంది టాలీవుడ్ బాక్సాఫీస్. ఈ నెలకు ‘ఓజీ’ సహా కొన్ని క్రేజీ సినిమాలు షెడ్యూల్ అయ్యాయి. సెప్టెంబరు రెండో వారంలో బాక్సాఫీస్ పోరు ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ నెల 12న ‘మిరాయ్’ పాన్ ఇండియా స్థాయిలో భారీగా రిలీజ్ కాబోతోంది. అదే రోజు ‘కిష్కింధపురి’ రానుంది. ‘కాంత’ కూడా ఆ వీకెండ్‌కే షెడ్యూల్ అయింది కానీ.. అది వాయిదా పడడం లాంఛనమే అంటున్నారు. తేజ సజ్జ, బెల్లంకొండ శ్రీనివాస్ సినిమాల మధ్యే పోరు ఉండొచ్చు. ఐతే ముందు సెప్టెంబరు 12కు డేట్ ఫిక్స్ చేసుకుంది ‘కిష్కింధపురి’నే. కానీ తర్వాత అదే తేదీకి ‘మిరాయ్’ రిలీజ్ ఖరారు చేసుకుంది. దీంతో తర్వాత ‘కిష్కింధపురి’ని ఒక రోజు లేటుగా మేకర్స్ నిర్ణయించుకున్నారు. కానీ చివరికి 12కే సినిమాను తీసుకురావాలని డిసైడయ్యాడు. ఆ ప్రకారమే ఈ రోజు ట్రైలర్లోనూ రిలీజ్ డేట్ ప్రకటించారు. ‘కిష్కింధపురి’ ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో ఈ రిలీజ్ క్లాస్ గురించి చిత్ర నిర్మాత సాహు గారపాటికి ప్రశ్న ఎదురైంది. నిర్మాతలందరూ ఒక్కటే అంటారు కదా, ఈ క్లాష్ ఏంటి, ముందు రిలీజ్ డేట్ ప్రకటించిన మీరు ఇబ్బంది పడడం ఏంటి అని అడిగితే.. తన అసంతృప్తిని సాహు బయటపెట్టేశాడు. లేటుగా తమతో పోటీకి వచ్చిన వాళ్లనే దీని గురించి అడగాలని.. ఆయన అన్నాడు. దీని వల్ల బాధ పడుతోంది మీరు కదా అని అంటే.. నిజంగా ఎవరు బాధ పడతారన్నది సెప్టెంబరు 12న తెలుస్తుందని సాహు అన్నాడు. దీన్ని బట్టి తమ సినిమా కంటెంట్ మీద ఆయన చాలా ధీమాగా ఉన్నారని అర్థమవుతోంది.

## చూస్తుండగానే 100 కోట్లు లాగేసింది

మన గళం, మొన్నటిదాకా మీడియా సర్కిల్స్ లోనూ పెద్దగా బజ్ లేని సినిమా కొత్త లోక. దుల్కర్ సల్మాన్ నిర్మాతగా రూపొందిన ఈ ఫాంటసీ హారర్ డ్రామాలో కళ్యాణి ప్రియదర్శన్ లీడ్ రోల్ పోషించిన సంగతి తెలిసిందే. ఒక మోస్తరు అంచనాలతో రిలీజైన లోక (ఒరిజినల్ పేరు) కేవలం వారం లోపే వంద కోట్ల గ్రాస్ దిశగా అడుగులు వేయడం మల్లువుడ్ జనాలను ఆశ్చర్యపరుస్తోంది. ఇంత వేగంగా హండ్రెడ్ క్రోర్స్ అందుకున్న వాటిలో ఎల్ 2 ఎంపురాన్, తుడరమ్ తర్వాత స్థానాన్ని ఆక్రమించుకుంది. మమ్ముట్టి భీష్మ పర్వాన్ని ఇంత తక్కువ గ్యాప్ లో క్రాస్ చేయడం ఎవరూ ఊహించలేదు. కేరళలో లోక స్ట్రాంగ్ గా రన్ అవుతోంది. తెలుగు వర్షన్ విషయానికి వస్తే ఒక రోజు ఆలస్యంగా రిలీజైనా ఇప్పటిదాకా సుమారు ఆరు కోట్ల దాకా గ్రాస్ నమోదు చేసినట్టు బయ్యర్ రిపోర్ట్. ఇది షాకింగ్ ఫిగరే. ఎందుకంటే కొన్ని మీడియం రేంజ్ స్ట్రెయిట్ సినిమాలు ఇందులో సగం తెచ్చుకోవడానికే కిందా మీద పడుతున్నాయి. సుందరకాండకు మంచి టాక్ వచ్చినా అది వసూళ్లుగా మారకపోవడం సదరు టీమ్ కు అంతు చిక్కడం లేదు. కొత్త లోక దెబ్బకే తన త్రిబాణధారి బార్బరీక్ ని జనం పట్టించుకోలేదనే రీతిలో ఆ దర్శకుడు చేసిన వీడియో బాగా వైరల్ అయ్యింది. ఈ లెక్కన కొంచెం డ్రైగా ఉన్న టైంలో కొత్త లోక చేసింది ఒకరకంగా సంచలనం లాంటిదే. ఈ వారం ఘాటీ, లిటిల్ హార్ట్స్, మదరాసి వస్తున్నాయి కాబట్టి కొత్త లోక రెండో వారం రన్ ఎలా ఉంటుందనేది వాటి టాక్స్ మీద ఆధారపడి ఉంటుంది. కేరళలో ఈ టెన్షన్ లేదు. ఎందుకంటే ఇప్పట్లో దీనికి కాంపిటీషన్ వచ్చే మూవీ ఏదీ లేదు. తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు మాత్రం కొంచెం వెయిట్ చేయాల్సి రావొచ్చు.


## గుడ్ న్యూస్ చెప్పిన కీర్తి సురేష్



మన గళం, టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ కెరీర్ పీక్స్‌లో ఉండగానే పెళ్లి చేసుకుంది. అయినప్పటికీ ఇండస్ట్రీకి దూరం అవకుండా.. వరుస చిత్రాల్లో నటిస్తోంది. కానీ గత కొద్ది కాలంగా విజయాన్ని అందుకోలేకపోతుంది. ఇక ఇటీవల కీర్తి ఉప్పుకప్పురంబు, రివాల్వర్ రీటా చిత్రాలతో ప్రేక్షకులను అలరించింది. ఈ రెండు బాక్సాఫీసు వద్ద హిట్ సాధించలేకపోయాయి. ఇక 2023 నుంచి హిట్ కోసం తాపత్రయపడుతున్న కీర్తి సురేష్‌కు నిరాశనే మిగులుతోంది. పెళ్లైనప్పటి నుంచి అమ్మడుకి లక్ పెద్దగా కలిసిరావడం లేదు. అయినా హిట్, ఫ్లాప్ అని ఆలోచించకుండా వరుస ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తోంది. తాజాగా, కీర్తి సురేష్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ గుడ్ న్యూస్ ప్రకటించింది. తాను చేస్తున్న సినిమాకు సంబంధించిన విషయాలను వెల్లడించింది. ఇందులో కోలీవుడ్ కీర్తి సురేష్, సంచలన దర్శకుడు మిస్కిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు ప్రవీణ్ విజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. ‘ప్రొడక్షన్-9’ వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని డ్రమ్‌స్టిక్ ప్రొడక్షన్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అలాగే త్వరలోనే షూటింగ్ కూడా స్టార్ట్ కాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ.. “మేము ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. ప్రొడక్షన్-9 ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది” అనే క్యాప్షన్ జత చేసింది. అలాగే మూవీ టీమ్‌తో తీసుకున్న ఫొటోలను షేర్ చేసింది. దీంతో ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు సూపర్ ఎగ్జైటెడ్.. అంటూ కంగ్రాట్స్ చెబుతున్నారు.

## ఇంటి బాధ్యతలు తలకెత్తుకున్న “ఎర్రమందారం”

మన గళం, ఇంటి బాధ్యతలు మోసే తండ్రి చనిపోతే ఆడి, పాడాల్సిన వయస్సులో ఇంటిపెద్దగా బాధ్యతలు తలకెత్తుకున్న కూతురు కథ “ఎర్రమందారం”. అదమ్య ఫిలిమ్స్ ప్రొడక్షన్ బ్యానర్ లో, దీక్ష గోయెల్ నిర్మాతగా, వలసాల మోహన్ కుమార్ డైరెక్షన్ లో రూపొందిన ఈ సినిమాలో కీర్తి మని కుమార్ ప్రధాన పాత్ర పోషించారు. 1990 దశకంలో తెలంగాణలోని ఓ మారుమూల కుగ్రామంలోని నిరుపేద కుటుంబంలో జరిగిన కథే ఇది. నిజ జీవితంలో మనకు తారసపడే కుటుంబాల కథలు, కన్నీళ్లు ఇందులో కనిపిస్తాయి. ప్రధాన పాత్ర పోషించిన కీర్తితోపాటు కార్తికేయ, రాజీకన్నా, మౌనిక బూసం, సంధ్య బూరుగుపల్లి తదితరులు వారి పాత్రల్లో ఒదిగిపోయారు. తరుణ్ కుమార్ రాకేషియా కెమెరా పనితనం ఈ సినిమాను మరో మెట్టు ఎక్కిస్తుంది. 90లలోని తెలంగాణ కుగ్రామంలోకి మనల్ని తీసుకువెళ్లి కూర్చోబెడతారు. అనవసర రణగొణ ధ్వనులు లేకుండా యశ్వంత్ నాగ్ ఇచ్చిన సంగీతం కూడా చక్కగా కుదిరింది. ఇది కేవలం ఒక్క ప్రధాన పాత్ర కథే అనుకుంటాం గాని, ప్రతి కుటుంబానికి ప్రతి మనిషికి ఓ తీరని గాథ ఉంటుందని దర్శకుడు చెప్పకనే చెబుతాడు. మనకు రోజూ బయట కనబడే సాధారణ మనుషుల ప్రవర్తనే స్క్రీన్ మీద కనిపిస్తుంది. తూకం వేసినట్టు పాత్రకు ఎంత అవసరమో అంత వరకే నటించారు గాని ఎక్కడా ఏ ఒక్క పాత్ర హద్దులు దాటి అతిగా ఉన్నట్టు అనిపించదు. అలాంటి నటీనటులను ఎంపిక చేసుకుని డైరెక్టర్ ను మెచ్చుకోకుండా ఉండలేం. డైలాగ్స్ రాసిన రూపక్ రొనాల్డ్స్, గోపీకృష్ణ శాఖాపూర్ లు... ఆ కాలానికి వెళ్లి రాసుకువచ్చినట్టు అనిపిస్తుంది. ఒక చక్కటి గ్రామీణ నేపథ్యం, ఎలాంటి అనవసర హంగామా లేని కుటుంబ కథా చిత్రం “ఎర్ర మందారం” అని చెప్పవచ్చు.




# టీమిండియాలో ఫిట్‌నెస్ టెస్ట్ కామెడీ..



మన గళం,రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా వంటి పలువురు భారత ఆటగాళ్లు ఇటీవల బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ టెస్టులు ఇచ్చారు. అదే సమయంలో విరాట్ కోహ్లీ లండన్‌లో తన ఫిట్‌నెస్ టెస్ట్ కంప్లీట్ చేశాడు. ఈ పరీక్షల్లో ఆటగాళ్లందరూ పాస్ అయ్యారు. కానీ, ఇప్పుడు ఒక నివేదిక ప్రకారం.. ఈ పరీక్షలు కేవలం నామమాత్రపువే అని తేలింది. ఎందుకంటే, వాటి రిజల్ట్స్ బయటపెట్టలేదు. మీడియాకు కూడా కనీసం సమాచారం ఇవ్వలేదు. విరాట్ కోహ్లీ టీమిండియా కెప్టెన్‌గా, రవిశాస్త్రి హెడ్ కోచ్‌గా ఉన్నప్పుడు యో-యో టెస్ట్ జట్టు ఎంపికకు ఒక ముఖ్యమైన ప్రమాణంగా ఉండేది. ఆ సమయంలో, ఈ పరీక్షలో ఫెయిలైన ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించేవారు. కానీ, ఇటీవల వచ్చిన ఒక నివేదిక ప్రకారం.. కోహ్లీ, రవిశాస్త్రిల హయాం తర్వాత భారత పురుషుల క్రికెట్ జట్టులో ఫిట్‌నెస్ పరీక్షలు కేవలం మొక్కుబడిగా మారాయి. ఇవి ఇప్పుడు ఆటగాళ్ల ఎంపికకు ప్రామాణికం కాదని ఆ నివేదిక పేర్కొంది. కొందరు పెద్ద ఆటగాళ్లు యో-యో, బ్రాంకో వంటి పరీక్షలు గాయాల ప్రమాదాన్ని పెంచుతాయని భావిస్తున్నారు. అందుకే, వారు తమ శరీరాలను ఇతర పద్ధతుల్లో నిర్వహించుకోవాలని కోరుకుంటున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక ఒక పత్రికా ప్రకటనలో ఇలా పేర్కొంది. "యో-యో, ఫిట్‌నెస్ చర్చను కొన్ని బలమైన గొంతులు నిరంతరం అణచివేస్తున్నాయి. కేవలం యో-యో మాత్రమే కాదు, 2 కిలోమీటర్ల పరుగు కూడా. ఒకప్పుడు యో-యో మార్కర్‌ను పెంచి ప్రమాణాలను మెరుగుపరిచేవారు. కానీ ఇప్పుడు అది కేవలం ఒక సాధారణ పరుగుగా మారింది. ఎలాంటి ఫలితాలు లేనప్పుడు, ప్రజలు దీన్ని ఎందుకు సీరియస్‌గా తీసుకుంటారు?" అని పేర్కొంది. భారత మాజీ స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్ కూడా రవిశాస్త్రి-కోహ్లీల హయాం ముగిసిన తర్వాత ఈ పరీక్షలు ఎప్పుడూ ఎంపికకు ప్రమాణాలు కాలేదని వెల్లడించాడు. 2019 ప్రపంచ కప్ తర్వాత, దాదాపు అందరు కాంట్రాక్ట్ ఆటగాళ్లకు ప్రతి సంవత్సరం మూడు సార్లు యో-యో టెస్ట్ నిర్వహిస్తున్నామని, కానీ అది ఎంపికకు ప్రాతిపదిక కాదని చెప్పాడు. కోచ్‌గా, ఎన్‌సీఏలో పనిచేసేవారుగా, ఆయా ఆటగాళ్ల ఫిట్‌నెస్ గురించి ఒక అవగాహన పొందడానికి మాత్రమే ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించాడు.

# కోర్టు తీర్పుతో ఊపిరి పీల్చుకున్న స్టార్ క్రికెటర్



మన గళం,పాకిస్తాన్ తరపున 35 టీ20 మ్యాచ్‌లు ఆడిన క్రికెటర్‌పై బ్రిటన్‌లో రేప్ కేసు నమోదైంది. గత నెలలో పాకిస్తాన్ షాహీన్స్ జట్టు తరపున ఇంగ్లాండ్?లో మ్యాచ్‌లు ఆడుతున్నప్పుడు అతడిని లండన్‌లో అరెస్టు చేశారు. కాంటర్‌బరీ మైదానంలో మెల్‌బోర్న్ క్రికెట్ క్లబ్‌తో మ్యాచ్ ఆడుతున్న సమయంలో గ్రేటర్ మాంచెస్టర్ పోలీసులు వచ్చి అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిపై ఒక మహిళ రేప్ ఆరోపణలు చేసింది. అయితే, ఇప్పుడు లండన్ కోర్టు ఈ కేసులో అతడికి భారీ ఊరటనిస్తూ తీర్పు ఇచ్చింది. పాకిస్తాన్ క్రికెటర్ హైదర్ అలీ ఈ కేసులో నిర్దోషిగా తేలింది. ఒక బ్రిటిష్-పాకిస్తానీ మహిళ హైదర్ అలీపై రేప్ ఆరోపణలు చేసింది. కానీ, సాక్ష్యాల కొరత కారణంగా కోర్టు ఈ కేసును రద్దు చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. క్రిమినల్ లా నిపుణుడు బారిస్టర్ మోయిన్ ఖాన్ హైదర్ అలీ తరపున వాదించారు. మాంచెస్టర్‌లోని ఒక హోటల్‌లో తనపై అత్యాచారం జరిగిందని ఒక బ్రిటిష్-పాకిస్తానీ మహిళ ఆరోపణలు చేయడంతో హైదర్ అలీని పోలీసులు విచారించారు. ఈ సమయంలో మాంచెస్టర్ పోలీసులు 24 ఏళ్ల హైదర్ అలీని అరెస్టు చేశారు. పోలీసులకు ఆ మహిళ ఇచ్చిన వివరాల ప్రకారం.. ఆమె మొదటిసారిగా జూలై 23, 2025న మాంచెస్టర్‌లోని ఒక హోటల్‌లో హైదర్ అలీని కలిసింది. ఆ తర్వాత ఆగస్టు 1న ఆష్ఫోర్డ్‌లో మళ్లీ కలిశారు. ఈ కేసులో మొదటిసారి కలిసిన దాదాపు రెండు వారాల తర్వాత మహిళ ఫిర్యాదు చేసింది. నివేదికల ప్రకారం.. హైదర్ అలీ ఇప్పుడు ఎక్కడికైనా వెళ్లడానికి స్వేచ్ఛగా ఉన్నాడని పోలీసులు చెప్పారు. అతను ఇప్పటికే తన పాస్‌పోర్ట్‌ను పోలీసు స్టేషన్ నుంచి తీసుకున్నాడు. ఎప్పుడైనా యూకే నుంచి వెళ్లిపోవచ్చు. హైదర్ అలీ ఈ కేసులో మొదట్నుంచీ తనపై వచ్చిన ఆరోపణలను ఖండించాడు. విచారణ బృందానికి, ఆ మహిళ తనకు తెలుసునని, వారు ఒకరికొకరు పరిచయం అని చెప్పాడు. కానీ, ఆ మహిళతో తాను ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశాడు. పోలీసులు అలీని అరెస్టు చేసిన తర్వాత, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అతడిని తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. అలీ పాకిస్తాన్ తరపున 35 టీ20 మ్యాచ్‌లు, 2 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. అతను 2020లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు.

# లంక పరువు కాపాడిన సన్‌రైజర్స్ ప్లేయర్



మన గళం, పాకిస్తాన్‌ను మట్టికరిపించిన తర్వాత నుంచి జింబాబ్వే జట్టులో కాన్ఫిడెంట్ పెరిగింది. తమ దేశానికి వచ్చిన ఏ జట్టును అయినా సరే చెమటలు పట్టించకుండా విడిచిపెట్టడం లేదు. ఓడిపోయినా ఆఖరి వరకూ పోరాడి ప్రత్యర్థికి గట్టి పోటీని ఇస్తుంది. శ్రీలంకతో ఇవాళ జరిగిన తొలి టీ20లో ఆల్‌మోస్ట్ గెలిచినంత పనిచేసింది. కానీ, ఆఖర్లో లంక ప్లేయర్ విధ్వంసంతో పరువు నిలిచింది. హరారేలోని హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జింబాబ్వే, శ్రీలంక మధ్య తొలి టీ20 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక జట్టు బౌలింగ్ ఎంచుకుని జింబాబ్వేను బ్యాటింగ్‌కి ఆహ్వానించింది. ఓపెనర్ బ్రయాన్ బెన్నెట్ తన బ్యాట్‌తో లంక బౌలర్లకు చుక్కలు చూయించాడు. 57 బంతులు ఆడిన బెన్నెట్ 12 ఫోర్లతో 81 పరుగులు చేశాడు. అతను తప్ప మిగతా బ్యాటర్లంతా విఫలమవడంతో భారీ స్కోర్ చేసే అవకాశాన్ని కోల్పోయి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. జింబాబ్వే ఇచ్చిన 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఓపెనర్లు శుభారంభం అందించారు. పాతుమ్ నిస్సంక 32 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 55 పరుగులు చేయగా.. కుశాల్ మెండిస్ 35 బంతుల్లో 38 పరుగులు చేశాడు. ఆ తర్వాత ముగ్గురు బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ బాట పట్టడంతో లంక ఓటమి ఖాయమని అందరు అనుకున్నారు. అదే సమయంలో కమిందు మెండిస్ 16 బంతుల్లో ఒక ఫోర్, నాలుగు సిక్సర్లతో 41 పరుగులతో నాటౌట్‌గా నిలిచి మ్యాచ్‌ని ఒంటిచేత్తో గెలిపించాడు. ఆఖరి ఓవర్ వరకూ సాగిన ఈ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు మరో ఐదు బంతులు మిగిలుండగానే నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో శ్రీలంక 1-0తో లీడ్‌లో ఉంది. ఐపీఎల్ 2025లో కమిందు మెండిస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడాడు.

# టీ20లో కింగ్ అతడే..



మన గళం,టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ఆటగాళ్ల ప్రదర్శన కేవలం పరుగులు, వికెట్ల ఆధారంగా మాత్రమే కాదు, వారి నిలకడ, మ్యాచ్ విన్నర్ ప్రదర్శనల ద్వారా కూడా అంచనా వేస్తారు. అటువంటి రికార్డులలో ఒకటి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు. ఇది ఒక సిరీస్‌లో అత్యంత ప్రభావవంతమైన ఆటగాడికి లభిస్తుంది. ఈ విషయంలో భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. భారత మాజీ కెప్టెన్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ 2010 నుంచి 2024 మధ్య ఆడిన 125 మ్యాచ్‌లు, 46 సిరీస్‌లలో తన అద్భుతమైన ప్రదర్శనతో ఏకంగా 7 సార్లు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. అతని నిలకడ, ఏ పరిస్థితుల్లోనైనా పరుగులు చేయగల సామర్థ్యం అతనికి ఈ స్థానాన్ని అందించాయి. భారత మరో స్టార్ బ్యాట్స్‌మెన్ సూర్యకుమార్ యాదవ్ చాలా తక్కువ సమయంలోనే ఈ జాబితాలో చేరాడు. 2021 నుంచి 2025 మధ్య ఆడిన 83 మ్యాచ్‌లు, 23 సిరీస్‌లలో సూర్య 5 సార్లు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. అతని 360 డిగ్రీ బ్యాటింగ్ స్టైల్, అద్భుతమైన స్ట్రైక్ రేట్ అతడిని టీ20 క్రికెట్‌లో సూపర్‌స్టార్‌గా మార్చాయి. శ్రీలంక ఆల్‌రౌండర్ వనిందు హసరంగా కూడా ఈ జాబితాలో ఉన్నాడు. అతను 2019 నుంచి 2025 మధ్య ఆడిన 79 మ్యాచ్‌లు, 24 సిరీస్‌లలో 5 సార్లు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. హసరంగా బంతి, బ్యాట్ రెండింటితోనూ జట్టుకు గేమ్ ఛేంజర్‌గా నిరూపించుకున్నాడు. పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజం కూడా 5 సార్లు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. అతను 2016 నుంచి 2024 మధ్య ఆడిన 128 మ్యాచ్‌లు, 37 సిరీస్‌లలో ఈ ఘనత సాధించాడు. బాబర్ తన టెక్నికల్ స్కిల్స్, నిలకడ ఆటతీరుతో పాకిస్తాన్‌కు అత్యంత నమ్మకమైన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు.

# ఆస్ట్రేలియా ప్లేయర్లే టార్గెట్‌గా...
# మైఖేల్ క్లార్క్‌పై రాబిన్ ఉతప్ప ఆగ్రహం



మన గళం, ఐపీఎల్ చరిత్రలో అత్యంత వివాదాస్పద ఘట్టంగా నిలిచిన 2008 స్లాప్‌గేట్ ఘటన మళ్లీ చర్చకు దారి తీసింది. లలిత్ మోదీ , మాజీ ఆస్ట్రేలియా కెప్టెన్ మైఖేల్ క్లార్క్ కలిసి ఆ ఘటన వీడియోను ఇటీవల బహిరంగం చేయడంతో, క్రికెట్ ప్రపంచంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముంబై ఇండియన్స్ - పంజాబ్ మ్యాచ్‌లో హర్భజన్ సింగ్, శ్రీశాంత్‌పై కోపంతో చెంపదెబ్బ కొట్టడం ఆ సమయంలో సంచలనం సృష్టించింది. ఆ ఘటనకు గాను హర్భజన్‌పై 11 మ్యాచ్‌ల నిషేధం విధించగా, ఇద్దరు ఆటగాళ్లు కాలక్రమేణా మనస్పర్థలు పక్కన పెట్టి స్నేహపూర్వకంగా మెలగడం ప్రారంభించారు. అనేక ఇంటర్వ్యూలలో హర్భజన్ తన తప్పు ఒప్పుకొని క్షమాపణలు చెప్పగా, శ్రీశాంత్ కూడా సానుకూలంగా స్పందించాడు. ప్రస్తుతం వీరిద్దరూ వ్యాఖ్యాతలుగా, ప్రమోషన్లలో కలిసి కనిపిస్తున్నారు. కానీ, ఇప్పుడు ఆ వీడియోను మళ్లీ బయటపెట్టడం 'పాత గాయం మళ్లీ తీయడమే''నని మాజీ టీమిండియా క్రికెటర్ రాబిన్ ఉతప్ప మండిపడ్డాడు. కిమ్-అప్పా షోలో మాట్లాడుతూ, ఉతప్ప మైఖేల్ క్లార్క్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆ స్లాప్‌గేట్ విషయం.. అలాంటి విషయం ఎవరైనా ఇలా బహిరంగం చేస్తారా? ఆస్ట్రేలియా క్రికెట్‌లోనూ ఇలాంటివి జరిగాయి. కానీ వాటిని ఆటగాళ్ల గౌరవం కోసం బయటపెట్టలేదు. మరి మాకు ఎందుకు? 20 ఏళ్ల తర్వాత ఆ ఇద్దరు మళ్లీ ఆ మానసిక వేదనను అనుభవించాల్సిన పరిస్థితి ఎందుకు తెస్తున్నారు?' అని ఉతప్ప ప్రశ్నించారు. 'గోధుమ చర్మం లేని వాళ్లు చాలా సులభంగా తప్పించుకుంటారు. కానీ భారత క్రికెటర్ల విషయంలో మాత్రం తప్పు పదేపదే రచ్చ చేస్తారు. ఇది ఎంతవరకు న్యాయం? మనమంతా మనుషులమే, తప్పులు చేస్తాం. కానీ ఆ తప్పును మళ్లీ మళ్లీ బయటపెట్టి అవమానించడం ఎవరికి ఉపయోగం? ఇలా చేసి మరీ వ్యూస్ సంపాదించడం కోసం మనుషుల గౌరవాన్ని తాకట్టుపెట్టకూడదు. ఇది ఎవరికీ ఉపయోగపడదు' అని ఉతప్ప నిలదీశాడు.

# ఆసియా కప్ 2025లో ఇండియా ఫేవరెట్

మన గళం,ఆసియా కప్-2025 ఈసారి అభిమానులకు మినీ క్రికెట్ విందు అందించనుంది. పొట్టి ఫార్మాట్లో జరగబోయే ఈ ఖండాంతర టోర్నీకి సెప్టెంబరు 9న శ్రీకారం చుడనుంది.ఆతిథ్యం భారత్‌కే దక్కినా.. పాకిస్తాన్ క్రికెట్ బోర్డుతో ఉన్న పూర్వ ఒప్పందం కారణంగా ఈ టోర్నీ తటస్థ వేదిక యూఏఈలో జరుగనుంది. లిగ్రూప్ లైన్‌అప్ : గ్రూప్-'ఎ'లో భారత్, పాకిస్తాన్, యూఏఈ, ఒమన్.. గ్రూప్-'బి'లో శ్రీలంక, అఫ్గనిస్తాన్, బంగ్లాదేశ్, హాంకాంగ్ తలపడనున్నాయి. చివరిసారి 2022లో టీ20 ఫార్మాట్లో జరిగిన ఆసియా కప్‌లో శ్రీలంక, పాకిస్తాన్‌ను ఓడించి టైటిల్ గెలుచుకుంది. ఆ టోర్నీలో భారత జట్టు సూపర్ ఫోర్ దశలోనే పాకిస్తాన్, శ్రీలంక చేతిలో ఓడి బయటపడింది.లిప్రపంచకప్‌లో టీమిండియా సత్తా:ఆ చేదు జ్ఞాపకాలను పక్కన పెట్టి, రోహిత్ సేన టీ20 వరల్డ్‌కప్-2024లో అద్భుత ప్రదర్శన కనబరచి ట్రోఫీని గెలుచుకుంది. ఆసాంతం అజేయంగా నిలిచిన భారత్ టైటిల్ సాధించింది. మరోవైపు పాకిస్తాన్ మాత్రం గ్రూప్ దశలోనే అమెరికా చేతిలో ఓడి నిష్క్రమించింది. లిచాంపియన్స్ ట్రోఫీ గెలిచిన భారత్:2023లో వన్డే ఫార్మాట్‌లో జరిగిన ఆసియా కప్‌లో కూడా భారత్ విజేతగా నిలిచింది. అనంతరం వన్డే వరల్డ్‌కప్-2023లో ఫైనల్ చేరినా ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైంది. అయితే ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో మాత్రం భారత్ టైటిల్ గెలిచి దూకుడు చూపింది. ఈ టోర్నీలో పాక్ ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండానే అవుట్ కాగా.. శ్రీలంక అర్హత పొందలేకపోయింది. బంగ్లాదేశ్ కూడా వరుస ఓటములతో ఇంటిబాట పట్టింది. లిఅఫ్గనిస్తాన్ రైజింగ్ టీమ్ :ఇటీవల అఫ్గనిస్తాన్ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శనలు ఇస్తోంది. 2024 టీ20 వరల్డ్‌కప్‌లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ను ఓడించి సెమీస్ చేరింది. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో కూడా తొలిసారి పాకిస్తాన్‌పై గెలిచి సెన్సేషన్ సృష్టించింది. చివర్లో ఒత్తిడిలో ఓడి బయటపడినా.. చాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించింది. ఆ టోర్నీలో ఇంగ్లండ్‌ను ఓడించి తన శక్తిని చాటింది. మదన్ లాల్ విశ్లేషణ:భారత మాజీ క్రికెటర్ మదన్ లాల్ మాట్లాడుతూ'టీమిండియా ఈ టోర్నీలో ఫేవరెట్ జట్టే. కానీ టీ20 ఫార్మాట్లో ఎప్పుడైనా ఏదైనా జరగొచ్చు. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌ల ప్రదర్శనలతో పాటు అఫ్గనిస్తాన్ ప్రత్యేకంగా గమనించాల్సిన జట్టు.

# గంగమ్మ ఒడికి గణనాథుడు

**– కర్నూలులో ఘనంగా నిమజ్జనోత్సవం – కిటకిటలాడిన వినాయక ఘాట్**





మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. గురువారం నిమజ్జనోత్సవం వైభవంగా జరిగింది. గణనాథులు గంగమ్మ ఒడి చేరుకున్నారు. తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న బొజ్జగణపయ్యలు తల్లిఒడి చేరుకున్నారు. నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రతి విగ్రహం వద్ద అన్నప్రసాదాలు అందజేశారు. రాంబొట్ల దేవాలయం లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు, నగర మేయర్ బి.వై.రామయ్య, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనోత్సవానికి గణపయ్యను సాగనంపారు. అదేవిధంగా వివిధ కాలనీల్లో కొలువుదీరిన వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలివెళ్లాయి. భారీ క్రైన్ లతో వినాయక విగ్రహాలను కేసీ కేనాల్ చేర్చారు. ఇక సెలవు అంటూ గణనాథులు గంగమ్మ ఒడి చేరుకున్నారు. భక్తుల గణపయ్యలను దర్శించుకుని పూజలు చేశారు. స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు. నిమజ్జనోత్సవం సందర్భంగా యువత కేరింతలు కొట్టారు. డాన్సలు వేస్తూ యువత చిందులేశారు. డీజేలు మారుమోగాయి. వినాయక విగ్రహాలతో వినాయక్ ఘాట్ నిండిపోయింది. నిమజ్జనోత్సవాన్ని తిలకించేందుకు తరలివచ్చిన జనంతో ఆ ప్రాంతం





కిటకిటలాడింది. ప్రధాన రహదారి వెంట భక్తుల సౌకరార్థం అన్నప్రసాదల పంపిణీ చేశారు. అర్ధరాత్రి దాటినా వినాయకుల నిమజ్జనం కొనసాగుతూనే ఉంది.

# గణేష్ నిమజ్జనం శోభా యాత్ర ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు పాతబస్తీలో సాగుతున్న నిమజ్జనం శోభా యాత్రను గురువారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ సూచనలు చేశారు. గణేష్ నిమజ్జనం సజావుగా సాగేలా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక నిమజ్జన ఘట్టాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ సీఐ తేజోమూర్తి, ఎస్సైలు వేణుగోపాల రాజు, ఖాజావలి, స్పెషల్ పార్టీ పోలీసులు ఉన్నారు.

# రియల్-టైమ్ షాపింగ్ కోసం



మనగళం, ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సరికొత్త ఫీచర్‌ను అందుబాటులో తీసుకొచ్చింది. దీని ద్వారా కస్టమర్లు మరింత సౌకర్యవంతంగా, సులభంగా షాపింగ్ చేసేందుకు వీలవుతుందని అమెజాన్ చెబుతోంది.లెన్స్‌లైవ్ పేరుతో ప్రారంభించిన ఈ ఫీచర్ ద్వారా కస్టమర్లు తమ చుట్టూ ఉన్న వస్తువులను స్కాన్ చేసి అమెజాన్‌లో కొనుగోలు చేసే వీలుంటుంది. ఇది గూగుల్ లెన్స్ మాదిరిగానే ఉంటుంది. ప్రస్తుతానికి ఈ ఫీచర్‌ను అమెరికాలోని 10 లక్షలకు పైగా ఐఓఎస్ కస్టమర్లకు అనుమతిచ్చింది. త్వరలో అందరికీ అందుబాటులోకి వస్తుందని అమెజాన్ వెల్లడించింది. ఈ ఫీచర్‌ను ఉపయోగించి అమెజాన్ ద్వారా కెమెరా స్క్రీన్‌పై కనిపించే వస్తువులను స్కాన్ చేయవచ్చు. అనంతరం ఆ వస్తువుకు మ్యాచింగ్ ఉన్న ఉత్పత్తులను ఎంపిక చేసుకోవచ్చు. లెన్స్‌లైవ్ ద్వారా కెమెరాలో కనిపించే వస్తువుపై ట్యాప్ చేయడం ద్వారా ఫోకస్ అవుతుందని, దాన్ని షాపింగ్ బాస్కెట్‌లోకి సేవ్ చేసే ఆప్షన్లు కనిపిస్తాయి. ఈ ఫీచర్ అమెజాన్ తన ఏఐ అసిస్టెంట్ రుఫుసును కూడా వాడుకునే సౌకర్యం కల్పిస్తోంది. ఏదైనా ఉత్పత్తిని సెర్చ్ చేసే సమయంలో సమాచారం, ఇంటరాక్టివ్ కోసం ఇది పనిచేస్తుంది. అమెజాన్ వెబ్ సర్వీసెస్(ఏడబ్ల్యూఎస్) టెక్నాలజీ ఆధారంగా పనిచేయనుంది.

# తెదేపా కార్యకర్తలపై వైసీపీ వర్గీయుల దాడిని ఖండించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



మన గళం,కర్నూలు రూరల్ : కర్నూలు జిల్లా కోసిగిలో టిడిపి కార్యకర్తల పై వైసీపీ వర్గీయుల దాడిని ఎంపీ బస్తిపాటి నాగరాజు ఖండించారు... ఘటన పై పోలీస్ అధికారులతో మాట్లాడిన ఎంపీ , దాడికి పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు...వాట్సాప్ స్టేటస్ లో తెలుగుదేశం పార్టీ నాయకుల వీడియోలు, ఫోటోలు పెట్టుకుంటున్నారంటూ టీడీపీ కార్యకర్తలు నర్సిరెడ్డి, యంకన్న, నాగిరెడ్డి పై వైసీపీ వర్గీయలు వేట కొడవళ్ళతో దాడి చేయడం సిగ్గు చేటన్నారు... బాధితులకు పార్టీ అండగా ఉంటుందన్న ఎంపీ... వైకాపా నాయకులు , కార్యకర్తలు ఇప్పరికైనా టీడీపీ వర్గీయుల పై దాడులను మానుకోవాలని, లేదా తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# వినాయక నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



**– సిరి సంపదలతో జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : వినాయక నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం రాంబొట్ల దేవాలయం లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు, నగర మేయర్ బి.వై.రామయ్య, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సాగనంపారు. అనంతరం రాంబొట్ల దేవాలయం వద్ద జరిగిన గణనాథుడి లడ్డు వేలం పాటలో లడ్డును 6 లక్షల 1 వేయి రూపాయలకు వరుసగా ఐదోవ సారి నంద్యాల పార్లమెంట్ సభ్యులు డా.బైరెడ్డి శబరి దక్కించుకున్నారు.

# ‘నగరూరు’కు అభినందనల వెల్లువ














మనగళం, కర్నూలు సిటీ : ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్టక్చర్ డెవలప్ మెంట్ డైరెక్టర్ గా ఎన్నికైన బీజేపీ నేత నగరూరు రాఘవేంద్రకు అభినందనలు వెల్లువెత్తాయి. ఆదోని ఎమ్మెల్యే పార్థ సారథి, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు నీలకంఠ, నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులు నగరూరికి అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం 14 మందిని డైరెక్టర్లుగా నియమించగా బీజేపీ తరపున రాష్ట్రం నుంచి కేవలం నగరూరు రాఘవేంద్ర ఎన్నిక కావడంపై బీజేపీ శ్రేణులు, స్నేహితులు, సన్నిహితులు, బంధువులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యక్షంగా కలిసి కొందరు... మరికొందరు ఫోన్ చేసి నగరూరు రాఘవేంద్రను అభినందిస్తున్నారు. నగరూరు ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్టక్చర్ డెవలప్ మెంట్ డైరెక్టర్ గా ఎన్నికైన విషయం తెలుసుకున్న బీజేపీ శ్రేణులు, స్నేహితులు, అభిమానులు కేరింతలు కొట్టారు. పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. బీజేపీ పటిష్టతకు, బలోపేతానికి నగరూరు చేసిన... చేస్తున్న సేవలకు గుర్తింపు లభించిందని ఈ సందర్భంగా స్నేహితులు, అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310